www.prajasakti.com
ప్రజాశక్తి
సోమవారం 1 జులై 2024
5
అన్నమయ్య

గ్రామీణ మహిళలకు ఉచిత శిక్షణ తరగతులు

ప్రజాశక్తి - రాయచోటి

గ్రామీణ మహిళలకు టైలరింగ్, బ్యూటీ పార్లర్ మేనేజ్మెంట్, ఎంబ్రాయిడరి, ఫ్యాబ్రిక్ పెయింటింగ్‌లపై కెనరా బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి సంస్థ, గర్ల్స్ ఐటిఐ కళాశాల ప్రక్కన తిరుపతి రోడ్డు, కడప వారి ఆధ్వర్యంలో గ్రామీణ మహిళలకు (అన్నమయ్య, కడప జిల్లాల) జూలై 01 నుంచి 30 రోజుల పాటు ఉచిత శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. 18 సంవత్సరాల నుంచి 45 సంవత్సరాల వయస్సు ఉన్న గ్రామీణ నిరుద్యోగ మహిళలపై శిక్షణ కార్యక్రమాలకు అర్హులన్నారు. గ్రామీణ ప్రాంతాల మహిళలకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. దూరప్రాంతాల నుంచి వచ్చే వారికి ఉచిత వసతి, భోజన సౌకర్యాలను కల్పిస్తామన్నారు. గ్రామీణ ప్రాంతాలలోని అర్హులైన నిరుద్యోగ మహిళలు తమ ఆధార్ కార్డు, రేషన్ కార్డులతో కడపలో ఉన్న కెనరా బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి సంస్థకు వెళ్లి రిజిస్టర్ చేసుకోవచ్చున్నారు. మరిన్ని వివరాలకు 9440905478, 9985606866, 9440933028లలో సంప్రదించాలని పేర్కొన్నారు.

పర్యావరణాన్ని కాపాడుదాం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-మదనపల్లి

మొక్కలను నాటి వాటిని పరిరక్షించి పర్యావరణాన్ని కాపాడుదామని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా పిలుపునిచ్చారు. ప్రతి ఆదివారం చెట్లను నాటే కార్యక్రమానికి ఎమ్మెల్యే శ్రీకారం చుట్టారు. మదనపల్లిలో పచ్చదనాన్ని పెంపొందించేందుకు యాభై వేల చెట్లను పెంచాలని ప్రణాళికతో నేడు చెట్లు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. మున్సిపల్ పరిధిలోని బికేపల్లి కాలనీలో మున్సిపల్ కమిషనర్ ప్రమీల, సచివాలయ సిబ్బంది, టిడిపి నాయకులతో కలసి ఎమ్మెల్యే షాజహాన్‌బాషా చెట్లను నాటారు. చౌడేశ్వరి కళ్యాణమడపం నుంచి ఆర్‌ఆర్ కళ్యాణమండపం, ఎస్‌బిఐ కాలనీ సమీపం లోని జెఎన్‌ఆర్ గ్రాండ్ వద్ద మొక్కలు నాటారు.కార్యక్రమంలో టౌన్ బ్యాంక్ మాజీ ఛైర్మన్ నాదేళ్ల విద్యాసాగర్, గోళ్లపూడి తిరుపతిరావు పాల్గొన్నారు.

మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే షాజహాన్ బాషా

అద్భుత సృష్టి సత్యహరిశ్చంద్ర నాటకం

- ఆచార్య మూల మల్లికార్జునరెడ్డి

ప్రజాశక్తి - కడప అర్బన్

తెలుగులో వచ్చిన వందలాది నాటకాల్లో బలిజేపల్లి లక్ష్మీకాంత కవి రచించిన సత్య హరిశ్చంద్ర అద్భుత సృష్టి అని, ఈ నాటకానికి ఉన్నంత గౌరవం తెలుగు నాటకాల్లో మరొకటి లేదంటే అతిశయోక్తి కాదని, వైఎస్‌ఆర్ జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి అన్నారు. సంఘం ఆధ్వర్యంలో కడప రాజీవ్ కల్చరల్ క్లబ్‌లో ఆదివారం ఉదయం బలిజేపల్లి వారి 71వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల్లో మారుమూల గ్రామాల్లో సైతం హరిశ్చంద్ర పద్యాలు పాడని వారు కనిపించరని అన్నారు. తెలుగు విశ్రాంత అధ్యాపకులు జీవకళ సత్యనారాయణ ప్రసంగిస్తూ బలిజేపల్లి వారు నాటకం రాసి వంద సంవత్సరాలు పైబడిన ఇప్పటికీ రోజూ ఎక్కడో ఒకచోట హరిశ్చంద్ర ప్రదర్శింపబడందే సూర్యోదయం జరగదనే ధీమా వ్యక్తం చేశారు. హరిశ్చంద్ర నాటకంలో ప్రధాన పాత్రలు పోషించి ప్రేక్షక ఆదరణ పొందిన కళాకారులు తక్కోలు సుబ్బన్న, వలసిగాండ్ల సుధాకర్, భూమి రెడ్డి స్వరూపారాణి, కవి డాక్టర్ వెల్లాల వెంకటేశ్వరాచారి, శూలం పోలయ్య లను ఘనంగా సత్కరించారు. తర్వాత ప్రసిద్ధ రంగస్థల కళాకారులు మందల మురళి, బ్యాంకు గంగయ్య, బాల ఓబయ్య, రామసుబ్బయ్య హరిశ్చద్ర నాటకంలోని పద్యాలను రాగయుక్తంగా ఆలపించారు. కార్యక్రమంలో జ్యోతి జార్జి, సంటెన్న,చెన్నయ్య, హరి పాల్గొన్నారు.

కళాకారులను సన్మానిస్తున్న మల్లికార్జునరెడ్డి

సంఘటితంగా ముందడుగు వేద్దాం

ఆర్యాట్ కృష్ణప్రసాద్‌ను సన్మానిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-పీలేరు

బలిజల సమస్యల పరిష్కారానికి సంఘటితంగా ముందడుగు వేయాలని బలిజ సేన రాష్ట్ర అధ్యక్షులు ఆర్యాట్ కృష్ణ ప్రసాద్ తెలిపారు. వాల్మీకిపురంలో నియోజకవర్గ స్థాయి బలిజ నాయకుల ఆత్మీయ సమావేశం విశ్రాంత ఎస్ఐ శంకరయ్య నేతృత్వంలో నిర్వహించారు. ముందుగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆర్యాట్ కృష్ణప్రసాద్ కు పూలమాలతో సత్కరించి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బలిజలు రాయలసీమ ప్రాంతంలో అత్యంత వెనుకబడి ఉన్నారని, పేరుకు సంఖ్యా బలం ఉన్నా అటు ఆర్థికముగాను, ఇటు రాజకీయంగానూ ఎదుగుదలకు నోచుకోలేదని అన్నారు. బలిజలు ఐకమత్యంగా ఉంటూ ఒకరికి ఒకరు పరస్పర సహకారంతో వెళితేనే అన్ని రంగాల్లో బలిజల అభివృద్ధి సాధ్యమని చెప్పారు. రాష్ట్రం మొత్తం అన్ని జిల్లాల్లో బలిజ సేన కమిటీల ఏర్పాటు జరిగిందని, త్వరలోనే పీలేరు నియోజకవర్గ బలిజసేన కమిటీని కూడా అందరి సహకారంతో ఏర్పాటు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర బలిజసేన రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రామచంద్ర, పీలేరు నియోజకవర్గ అధ్యక్షులు శంకరయ్య , మనోహర్, రామకృష్ణ, ఆనంద, శేఖర్, వెంకటరమణ, వంశి, శ్రీనివాసులు, రాజా పాల్గొన్నారు.

ఆయుర్వేద వైద్యం ఎంతో శ్రేయస్కరం

ప్రజాశక్తి-మదనపల్లి

నేటి దైనందిన జీవితంలో ఆయుర్వేదం వైద్యం వలన ఎంతమేలు జరుగుతుందని దీని ద్వారా ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ రావని మదనపల్లి ఎమ్మెల్యే ఎం.షాజహాన్‌బాషా పేర్కొన్నారు. ఆదివారం స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ లో సిఐటియు, పట్టణంలోని బెటర్ లైఫ్ ఆయుర్వేదిక్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాన్ని నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ సిఐటియు ఆధ్వర్యంలో కామ్రేడ్ పర్సా సత్యనారాయణ శత జయంతి కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించడం ఎంతో సంతోషకరమని అన్నారు. అంతేకాకుండా ఆయుర్వేద వైద్యం మన పూర్వీకుల నుండి అనాదిగా వస్తున్నదని దీని ద్వారా ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవని అన్నారు. ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరంలో అంగన్వాడీ కార్యకర్తలకు ఏర్పాటు చేయడం, వారికి ఉచితంగా మందులు పంపిణీ చేయడం కూడా అభినందించదగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమానికి అంగన్వాడి నాయకురాలు మధురవాణి అధ్యక్షత వహించారు. అనంతరం వైద్య శిబిరంలో పాల్గొన్న అంగన్వాడీ కార్యకర్తలకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సిఐటియు అన్నమయ్య జిల్లా గౌరవాధ్యక్షులు పి శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు తెలకపల్లి హరేంద్రనాథ్ శర్మ, అంగన్వాడి నాయకురాలు రాజేశ్వరి, గంగ, టౌన్ బ్యాంక్ మాజీ చైర్మన్ నాదేళ్ల విద్యాసాగర్, జనసేన నాయకులు రామాంజులు, దారం అనిత, జడ్పీ హైస్కూల్ హెడ్మాస్టర్ సుబ్బారెడ్డి, ఆసుపత్రి నిర్వాహకులు ముని వెంకటప్ప, డాక్టర్ దివ్య, డాక్టర్ దీప్తి మరియు అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే షాజహాన్ బాషా

పనికి తగ్గ వేతనం ఇప్పించాలి

ప్రజాశక్తి - కడప అర్బన్

ఆర్‌జెయుకెటి పరిధిలోని ట్రిపుల్ ఐటిలో పని చేస్తున్న కాంట్రాక్టు గెస్టు ప్యాకల్టీకి సమాన పనికి సమాన వేతనం ఇప్పించాలని ఆర్‌జెయుకెటీ గెస్ట్ ప్యాకల్టీ కోరారు. ఆదివారం కడప ఎమ్మెల్యే మాధవి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డికి ఇడుపులపాయలో పని చేస్తున్న గెస్ట్ ప్యాకల్టీలు జీతాలు పెంపుపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు సమస్యలు వివరిస్తూ 2018 కాంట్రాక్టు ఫ్యాకల్టీ నోటిఫికేషన్‌లో ఎగ్జామ్ ద్వారా ఎంపిక అయినట్లు చెప్పారు. కానీ గెస్ట్ ప్యాకల్టీ అనే డిసిగ్నేషన్ మాత్రమే ఇచ్చారని పేర్కొన్నారు. తమతో పాటు ఎంపికైన మరి కొంత మంది అభ్యర్థులకు అసిస్టెంట్ ప్రొఫెసర్ స్థాయిగా ఇచ్చినట్లు తెలిపారు. 2018లో ఎంపికైన అభ్యర్థులకు సెట్ అర్హత లేదనే కారణంతో గెస్ట్ ప్యాకల్టీ అనే డిసిగ్నేషన్ ఇచ్చారని వాపోయారు. నోటిఫికేషన్ లో పిహెచ్‌డి, సెట్ ఉండాలనేది నిబంధనలు కచ్చితంగా ఉండాలని సూచించలేదు అన్నారు. మా తర్వాత నియమాకం అయిన ప్యాకల్టీకి రూ.33 వేలు వేతనం చెల్లిస్తున్నారని, మాకు మాత్రం రూ.25 వేలు మాత్రమే వేతనం ఇస్తున్నట్లు పేర్కొన్నారు. 6 ఏళ్లుగా వెట్టిచాకిరి చేయించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్టు ఉద్యోగులకు రావాల్సిన బెనిఫిట్స్ ఏమి మాకు వర్తించడం లేదని చెప్పారు. వైసిపికి అనుగుణంగా నడిచే వారికి ఛాన్సలర్ కెసిరెడ్డి, విసి హేమ చంద్రారెడ్డి ఉద్యోగాల నుంచి తొలగించి రోడ్డుపైకి నెట్టివేశారని తెలిపారు. దీంతో హైకోర్టును ఆశ్రయించడంతో మళ్లీ మాకు ఉద్యోగాలు ఇచ్చినట్లు పేర్కొన్నారు. విద్యా అర్హత ప్రాతిపదికన 2018లో అధ్యాపకులుగా చేరిన వారికి డిజిగ్నేషన్ మార్చాలని కోరారు. పని భారం తగ్గించాలన్నారు. మహిళా ఉద్యోగులకు మెటర్నిటి శెలవులు ఇవ్వడంతో పాటు జీతాలను పెంచాలని కోరారు. చెప్పారు.

కడప ఎమ్మెల్యే మాధవికి వేంపల్లె వినతిపత్రం ఇస్తున్న గెస్ట్ ప్యాకల్టీ

సమాజానికి దిశా నిర్దేశకులు ఉపాధ్యాయులే

- డిఇఒ శివప్రకాష్‌రెడ్డి

ప్రజాశక్తి-రాయచోటి

ఉత్తమ సేవలతోనే ఉపాధ్యాయులకు సమాజంలో గుర్తింపు లభిస్తుందని డిఇఒ శివ ప్రకాష్‌రెడ్డి పేర్కొన్నారు. సంబేపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత వెంకటరామరాజుకు ఉద్యోగ విరమణ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో సన్మాన సభను ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన డిఇఒ మాట్లాడుతూ విద్యాపరంగా, సామాజిక పరంగా ఉత్తమ సేవలు అందించినప్పుడే ఉపాధ్యాయులకు సమాజంలో గుర్తింపు లభిస్తుందని అన్నారు. పాఠశాలలోని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేయాలన్నారు. ప్రస్తుత ఉపాధ్యాయులు మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులకు సామాజిక స్పృహ,శాస్త్రీయత గురించి నేర్పించాలని అన్నారు. ఉద్యోగ విరమణ చెందుతున్న వెంకటరామరాజును తోట ి ఉపాధ్యాయులు ఆదర్శంగా తీసుకొని పనిచేయాలని అన్నారు. ఈ సందర్భంగా స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు ప్రదర్శించిన కలర్ పార్టీ, విద్యార్థులు ప్రదర్శించిన కోలాటం, చెక్కభజన, నృత్యాలు పలువురిని ఆకర్షించాయి. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు పదవి విరమణ చెందిన వెంకటరామరాజుకు బంగారు ఉంగరాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, బంధుమిత్రులు వెంకటరామరాజు దంపతులను పూల మాలలు, దుశ్శాలువా, మోమెంటోలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి, చప్పిడి పద్మజ, టిడిపి బిసిసాధికార సమితి పాలఏకరి రాష్ట్ర కన్వీనర్ శివప్రసాద్‌నాయుడు, ప్రముఖ లాయర్, మాజీ ఎంపిటిసి, మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ నాగేశ్వర నాయుడు, ఎంఇఒ శ్రీనివాసులు, పిఆర్‌టియు రాష్ట్ర నాయకులు ఎబి రామకృష్ణంరాజు, ఎస్‌టియు జిల్లా అధ్యక్షులు శివారెడ్డి, రాష్ట్ర నాయకులు రవీంద్రనాథ్ రెడ్డి, యుటిఎఫ్ నాయకులు జాబిర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వెంకటరమరాజు దంపతులను సన్మానిస్తున్న డిఇఒ శివప్రకాష్‌రెడ్డి

రజక సంఘ సంక్షేమానికి కృషి

ప్రజాశక్తి-రాయచోటి

జిల్లాలోని రజక సంఘ సంక్షేమానికి కృషి చేస్తామని రజక సంఘం జిల్లా అధ్యక్షులు టి.రమేష్ బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ రాఘవేంద్ర పేర్కొన్నారు.ఆదివారం పట్టణం సమీపంలోని రాయుడు కాలనీ వద్ద ఉన్న రామాలయం వద్ద రజక సంఘ సమావేశంలో అన్నమయ్య జిల్లా రజక సంఘాన్ని ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి కడప ఉమ్మడి జిల్లా రజక సంఘ అధ్యక్షులు చేలో రవి అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా రజక సంఘం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి జిల్లాలోని రజక ప్రతినిధులు హాజరయ్యారు. జిల్లా రజక సంఘం అధ్యక్షులుగా టి.రమేష్ బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రాఘవేంద్ర, ప్రధాన కార్యదర్శిగా వి.శ్రీనివాసులు, ట్రెజరర్‌గా వి.అంజనమ్మ, జిల్లా ఉపాధ్యక్షులుగా ఎం.వి.రమణ, పి.సుబ్బారాయుడు, ఎస్.పెంచలయ్య, అర్.కృష్ణయ్య, చెంద్రాయుడు, కె.వెంకట రమణ, జ్ఞాన మూర్తి, నాగరాజు, శ్రీనివాసులు, నారాయణ, రెడ్డి ప్రసాద్, లక్ష్మి నారాయణ, వెంకటరమణ, కార్యదర్శులుగా వెంకట సుబ్బయ్య, శంకర్, బాలరాజు, ప్రసాద్, రమేష్, నటశేఖర్ మహిళా విభాగ అధ్యక్షులుగా విజయమ్మ, ఉపాధ్యక్షులుగా వెంకట లక్ష్మమ్మ, సరస్వతమ్మను అనుకున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో నూతన రజక సంఘం నాయకులు మాట్లాడుతూ రజకులను షెడ్యూలు కులాల జాబితాలో చేర్చాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా రజక నాయకులు శ్రీనివాసులు, ఎరికలయ్య, డాక్టర్.పిచ్చయ్య పాల్గొన్నారు.

నూతనంగా ఎన్నికైన రజకసంఘం నాయకులు

ప్రజలకు మెచ్చేలా మానవత సేవలు

ప్రజాశక్తి - రాయచోటి

ప్రజలకు మెచ్చేలా మానవత సేవలు చేస్తున్నామని సంస్థ నూతన అధ్యక్షులు జి. ఖాదర్‌బాషా, సెక్రెటరీ కోశాధికారి మురళీమోహన్, ఉపాధ్యక్షులు గంగాధర్ నాయుడు పేర్కొన్నారు. ఆదివారం మానవత శాఖ నూతన కార్యవర్గం ప్రమణా స్వీకారోత్సవం కార్యక్రమం డైట్ స్కూల్‌లో మాజీ అధ్యక్షులు చింతరెడ్డి వెంకట్రావి రెడ్డి, రాయచోటి మానవతాశాఖ చైర్మన్ అరమాటి శివగంగిరెడ్డి ,సెక్రటరీ వెంకట రామానాయుడు, గౌరవ అధ్యక్షులు వెంకటరమణ, జిల్లా కమిటీ సభ్యులు ఆనందరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమానికి కడప వాసి మానవత కేంద్ర కమిటీ నియంత్రణ డైరెక్టర్ రాతాల గోపి, నాగార్జున మహిళా డిగ్రీ కళాశాల డైరెక్టర్ బి. శివ విష్ణుమోహన్‌రెడ్డితోపాటు వృక్ష రక్షణ సమితి వ్యవస్థాపకులు తులసి రెడ్డి, రోటర్ క్లబ్ సభ్యులు సయ్యద్ రియజుద్దీన్, ఎస్‌కె హుస్సేన్, కొరియర్ షఫీ, కె.వి.ఎస్. నాయుడు, విశ్రాంత వెటర్నరీ వైద్యులు ఎం.వి రమేష్ మానవత కుటుంబ సభ్యులు హాజరయ్యారు. ముందుగా ఎన్నికైన కార్యవర్గం కమిటీని ప్రమాణా స్వీకారం చేశారు. అనంతరం వారిని అతిథులు పూలమాలలతో సత్కరించారు. మాజీ అధ్యక్షులు చింతాం రెడ్డి వెంకట్రామమి రెడ్డి (బాబు)ను నూతన కార్యవర్గం సభ్యులు సన్మానించారు. ఈ సందర్భంగా నూతన కమిటీ కార్యవర్గం సభ్యులు మాట్లాడుతూ తమపై నమ్మకంతో అవకాశం కల్పించిన మానవత కుటుంబ పెద్దలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా మానవతా సంస్థ ద్వారా ప్రజలకు సేవలందిస్తున్న మానవత తోడ్పాటుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తామన్నారు. రాయచోటి మానవతా శాఖ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు కొనసాగిస్తుండడం హర్షిణీయమని భవిష్యత్తులో తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తామని రోటరీ క్లబ్ సభ్యులు తెలిపారు. రాయచోటి మానవతా శాఖ ద్వారా శాంతిరథం, అంబులెన్స్, బాడీఫ్రిజర్, విద్యార్థులకు నైతిక విలువలు అవగాహన కల్పించడం, పర్యావరణాన్ని పెంపొందించేలా మొక్కలు నాటే కార్యక్రమం తో పాటు అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నామని మానవత శాఖ సభ్యులు వివరించారు. రాబోవు రోజుల్లో రాయచోటి శాఖ రాష్ట్రంలోని ఆదర్శ శాఖగా తీర్చిదిద్దేల అందరం కలిసి పని చేస్తామన్నారు. కార్యక్రమంలో ఇసి మెంబర్స్ శ్రీధర్ రెడ్డి, ఈశ్వరయ్య, నాగేశ్వర (సన్నీ), అల్లా బకాష్, రోటరీ క్లబ్, మానవత సభ్యులు పాల్గొన్నారు.

ఎన్నికైన మానవత శాఖ నూతన కార్యవర్గం

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఖాదర్‌బాషా

పెద్దిరెడ్డి కుటుంబాన్ని బహిష్కరించాలి

ప్రజాశక్తి-రాయచోటి

శాంతియుతంగా ఉన్న పుంగనూరు నియోజకవర్గాన్ని గొడవలు సృష్టించి ప్రజల్లో అశాంతిని నెలకొల్పాలని యోచిస్తున్న పెద్దిరెడ్డి కుటుంబాన్ని పుంగనూరుకు రానీయకుండా చేయాలని టిడిపి గాజుల ఖాదర్‌బాషా పేర్కొన్నారు. ఆదివారం టిడిపి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వంలో ప్రజలు హాయిగా ఉన్నారని పెద్దిరెడ్డి ద్వారా ఎన్నో కష్టాలు పడ్డారని అన్నారు. కుప్పం, మదనపల్లె, తంబళ్లపల్లెలో చాలామంది టిడిపి నాయకులపై అక్రమ కేసులు బనాయించి వేదింపులకు గురిచేశారని తెలిపారు. టిడిపి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ద్వారా రాష్ట్ర అభివృద్ధి చరిత్రలో నిలుస్తుందని అన్నారు. సమావేశంలో టిడిపి నాయకులు రవీంద్రారెడ్డి, అంజద్, అలీ ఖాన్, లౌకి బసిరెడ్డి, ప్రసాద్ పాల్గొన్నారు.

ఛత్రపతి శివాజీ విగ్రహ స్థాపనకు కృషి

ప్రజాశక్తి - కడప అర్బన్

కడప నగరంలో ఛత్రపతి వీరశివాజీ విగ్రహ స్థాపనకు కృషి చేయాలని ఎవిఆర్ విద్యా సంస్థల అధినేత అంబారపు వెంకటేశ్వర్లు, మరాఠీ కుటుంబ సభ్యులు కోరారు. ఆదివారం మరాఠీ వీధిలోని శాంతాబాయి కల్యాణమండపంలో ఎంఎల్‌ఎ మాధవి, టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డికి ఆత్మీయ సన్మానం చేశారు. కార్యక్రమంలో మరాఠీ సంఘ పెద్దలు ప్రభాకర్ రావు, రామకృష్ణారావు, నరేష్, వీరేంద్ర రావు, రవిశంకరరావు పాల్గొన్నారు.

నేడు కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

-కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిషోర్

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

ప్రజల నుంచి వారి సమస్యలను స్వీకరించి, వాటిని పరిష్కరించేందుకు సోమవారం ఉదయం 10.00 గంటల నుంచి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటితో పాటు గ్రామ, మండల, డివిజన్ స్థాయిలో కూడా నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిషోర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు తమ విజ్ఞప్తులను సంబంధిత గ్రామ, మండల, డివిజన్లలో అధికారులకు ఇవ్వాలని ఆయన సూచించారు. ముఖ్యంగా మండల, డివిజన్ స్థాయిలో సమస్యలు పరిష్కారం కాని అర్జీదారులే జిల్లా కేంద్రంలో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి రావాలని కోరారు.

క్రీడాకారులకు బ్లాక్ బెల్ట్ ప్రదానం

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

స్థానిక అన్నమయ్య తేక్వాండో అకాడమీలో మాస్టర్ సగినాల పిచ్చయ్య వద్ద శిక్షణ పొందుతున్న సయ్యద్ మొహమ్మద్ ఉమర్ , ధనకోటి హర్షవర్ధన్ ఆచారి జున్ 28 నుండి 30వరకు విశాఖపట్నంలో రాష్ట్ర అధ్యక్షులు హర్ష వర్ధన్, ప్రధాన కార్యదర్శి టి.చంద్రమౌళి ఆధ్వర్యంలో నిర్వహించిన బ్లాక్‌బెల్ట్ పరీక్షలో ఉత్తీర్ణులుయ్యారు. విజేతలను ఆదివారం ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులు రెడ్డి, అన్నమాచార్య ఇంజినీరింగ్ కళాశాల వైస్ చైర్మన్ చొప్పా యల్లారెడ్డి బెల్ట్ ప్రదానం చేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆకేపాటి మాట్లాడుతూ క్రీడాకారులు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో తేక్వాండో కోచ్ జాహిద్ అలి, జ్ఞాన సాయి, డీలర్ సుబ్బరామిరెడ్డి , సయ్యిద్ అహ్మద్, శ్రీనివాసులు ఆచారి పాల్గొన్నారు.

క్రీడాకారులను అభినందిస్తున్న ఎమ్మెల్యే ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి

జాతరకు హాజరైన టిడిపి ఇన్‌ఛార్జి ముక్కా, ఎమ్మెల్యే శ్రీధర్

గంగమ్మ జాతరలో 'ముక్కా', ఎమ్మెల్యే

ప్రజాశక్తి-రైల్వేకోడూరు

కోడూరు మండలం చియ్యవరం పంచాయతీ కమ్మపల్లి గ్రామ ప్రజల ఆహ్వానం మేరకు శ్రీగంగమ్మ తల్లి జాతరకు టిడిపి ఇన్‌ఛార్జి ముక్కా రూపానంద రెడ్డి,సతీమణి ముక్కా వరలక్ష్మి, ఎమ్మెల్యే అరవ శ్రీధర్, ముక్కా సాయి వికాస్ రెడ్డి, హాజరై గంగమ్మకు మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు కట్టా గుండయ్య నాయుడు, టివి రమణారెడ్డి,బొక్క సం చలపతి,తాటంశెట్టి నాగేంద్ర, ముద్దిన గిరినాయుడు ప్రకాష్,వేణుగోపాల్ రెడ్డి, గౌతమ్‌రాజు ఎన్‌డిఎ కూటమి ముఖ్య నాయకులు,కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

రామాంజులు సేవలు చిరస్మరణీయం

ప్రజాశక్తి- కలకడ

ఉపాధ్యాయుడు దివంగత రామానుజులు విద్యా వ్యవస్థకు చేసిన సేవలు చిరస్మరణీయమని మండల విద్యాశాఖ అధికారులు మునీంద్రనాయక్, రామచంద్రారెడ్డిలు కొనియాడారు. మండలంలోని కోన పంచాయితీ బంగారు వాండ్ల పల్లెలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న రామాంజులు గత నెల 19వ తేదీన గుండెపోటుతో మృతి చెందారు. శనివారం అతనికి తన స్వగ్రామమైన నడిమి చర్లలో శుభ స్వీకరణ కార్యక్రమానికి వారు హాజరై మాట్లాడారు. ఉపాధ్యాయుడిగా రామానుజులు విద్యార్థులకు క్రమశిక్షణ కలిగిన విద్యను అందించారని ,ఆయన లేని లోటు విద్యా వ్యవస్థకు తీరని లోటుగా అభివర్ణించారు. పాఠశాలలో విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు చిత్రలేఖనం, క్విజ్, వ్యాసరచన పోటీలు నేర్పించి విద్యార్థుల తల్లిదండ్రులచే మన్ననలు పొందారని అన్నారు. తనకి పదోన్నతులు లభించినప్పటికీ వెళ్లకుండా ప్రాథమిక పాఠశాలలో విద్య నేర్పించడం చాలా ఆనందదాయకంగా ఉంటుందన్న ఆలోచనతో ప్రాథమిక పాఠశాలలోనే విధులను నిర్వహించారని అన్నారు. మృతుడు రామాంజులకు ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు కలిగి ఉన్నారు.వీరిని ఉన్నత చదువులు చదివించి ఉత్తమ ఫలితాలలో ఉత్తీర్ణులు చేసిన ఘనత ఆయనకే దక్కుతుందని కొనియాడారు. ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తూ రామాను జులు మృతి చెందడంతో కుటుంబం రోడ్డున పడక తప్పలేదని, ప్రభుత్వం గుర్తించి వీరిని ఆదు కోవలసిన అవసరం ఉందని వారి పేర్కొన్నారు. రామానుజులు సంతాప సభకు అనేక మంది వచ్చి తమ సంతాపం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

వైభవంగా చింతల గంగమ్మ తిరుణాల

ప్రజాశక్తి-పెద్దమండ్యం

మండల కేంద్రం పెద్దమండ్యంలో చింతల గంగమ్మ తిరుణాలను నిర్వాహకులు వైభవంగా నిర్వహిం చారు. శనివారం ఉదయం గ్రామ పురోహితులు మణికంఠ శర్మతో అమ్మవారికి అభిషేకం, తీర్థ ప్రసాద వినియోగం చేశారు. ఆదివారం రాత్రి అమ్మవారు బాణాసంచా వేడుకలతో నెల్లూరి వారి కోలాటాలతో గ్రామ ఊరేగింపు నిర్వహించారు. ఊరేగింపు అనంతరం అమ్మవారికి ధీలు - బోనాలు మొక్కుబడులు చెల్లించారు. కార్యక్రమంలో గ్రామప్రజలు పాల్గొన్నారు.

జనసేన జెండా ఆవిష్కరణ

- భారీగా హాజరైన పార్టీ శ్రేణులు

ప్రజాశక్తి-బి.కొత్తకోట

పెద్దతిప్పసముద్రం మండలం అంకిరెడ్డిగారి పల్లి గ్రామం ఎగువ పల్లిలో జనసేన పార్టీ జెండాను ఆవిష్కరించారు. తంబళ్లపల్లి జనసేన ఇన్‌ఛార్జి పోతుల సాయినాథ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంలో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా సాయినాథ్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఆరు మండలాల ప్రజల సమస్యలను ఏవైనా ఉంటే తన దృష్టికి తీసుకువస్తే దానిని పరిష్కరించి ప్రజలకు అండగా ఉంటానని భరోసానిచ్చారు. గత వైసిపి ప్రభుత్వంలో ప్రజలకు ఏ ఒక్కరికి న్యాయం జరగలేదన్నారు. పబ్లిసిటీ తప్ప సామాన్య ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. వైసిపి పాలనలో భూకబ్జాలు, మోసాలు చేసి మళ్లీ కూటమి ప్రభుత్వం రాగానే పార్టీ మారాలని చూస్తున్నారని, వారి ఆటలు సాగనివ్వమని అన్నారు. ప్రభుత్వం రావడానికి కష్టపడ్డ ప్రతి కార్యకర్తలకి అధిష్టానం తోడుగా ఉంటుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో జనసేన నాయకులు,పీటీఎం మండలం మండలాధ్యక్షుడు శంకర ఉపాధ్యక్షుడు సురేంద్ర, శంకర్, రవికుమార్, గంగాద్రి,పవన్,పెద్దమండ్యం అధ్యక్షుడు శంకర, ఉపాధ్యక్షుడు మురళి,అనిల్,సూరి,మండల ప్రధాన కార్యదర్శి నగేష్, పాల్గొన్నారు.

ఆరోగ్యాన్నిచ్చే ఈత పండ్లు

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

ఈత పండ్లు ప్రతి ఒక్కరికీ నోరూరి స్తాయి. సహజ సిద్ధంగానే అవి ప్రతి ఏటా వేసవిలో వస్తాయి. సమయం, సందర్భం రావడంతో అవి మార్కెట్లో దర్శన మిస్తున్నాయి. వేసవి కాలంలో ప్రకృతి ప్రసా దించిన వాటిల్లో ఈత పండ్లు ఒకటి. మందులు లేకుండానే సహజ సిద్ధంగా ప్రతి ఏటా ఇవి వేసవిలో కాపు కాస్తుం టాయి. ఎండా కాలంలో మాత్రమే లభిస్తాయి. ఈత పండ్లు తినడం వల్ల ఉపయోగాలు ఉన్నాయని వైద్యులు చెబుతున్నారు. ఈత పండ్లను ఎల్లో బెర్రీస్ అని కూడా పిలుస్తారు. వీటిని చిన్నారులు మొదలుకొని పెద్దల వరకు తినవచ్చు. అంతేకాకుండా ఈత పండ్లలో ఉండే గ్లూకోస్, సుక్రోస్, ఫ్రక్టోస్ వంటి విటమిన్లు ఆరోగ్యానికి మేలు చేస్తాయి. వీటిని ప్రతిరోజు ఉదయం పూట తినడం వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుందని డాక్టర్లు చెబుతున్నారు. ముఖ్యంగా క్యాన్సర్ రాకుండా నిరోధిస్తాయి. ఈత పండ్లలో ఐరన్ సమృద్ధిగా ఉంటుంది. దీనివల్ల రక్త వృద్ధి జరుగుతుంది. శరీరంలో రోగ నిరోధక శక్తి పెరగడానికి ఈత పండ్లు ఎంతో ఉపయోగపడతాయని డాక్టర్లు సూచిస్తున్నారు. సాధారణంగా ఈత చెట్టు వంకలు, వాగులు తదితర ప్రాంతాల్లో దర్శనమిస్తాయి. ఈత చెట్టు నుండి కల్లును కూడా తీస్తారు. ఈత ఆకు శరీరం చల్లబడేందుకు ఉపయోగపడుతుంది. ఈత ఆకులతో చాలా ఉపయోగాలున్నాయి. వీటి నుంచి చాపలు, మరిన్ని గృహోపకరణ వస్తువులను తయారు చేస్తారు. ప్రస్తుత వాతావరణంలో వచ్చిన మార్పుల నేపథ్యంలో చాలావరకు ఈత సంపద అంతరించిపోయింది. ఈత పండ్లను ఇతర ప్రాంతాల నుంచి దిగుమతి చేసుకొని అమ్ముకుంటున్నామని వ్యాపారులు చెబుతున్నారు. వీటి ధర కూడా అందరికి అందుబాటులోనే ఉంటుంది. ఎంతో ఉపయోగపడే ఈత పండ్లు కాస్త వగరు తీపి కలిసి ఉంటాయి. వీటి సంపద సాగు ద్వారా కూడా చేపట్టవచ్చని యువత వ్యవసాయ అధికారులు చెబుతున్నారు. ఆ దిశగా అంతరించిన ఈత సంపదను మళ్లీ పునర్జన్మనిమ్పేందుకు కృషి చేద్దాం.

మాలమహానాడు మరింత బలోపేతం

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

రాష్ట్రంలో ఏపి మాల మహానాడును మరింత బలోపేతం చేసే దిశగా ముందుకు వెళుతున్నట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జాకబ్ విజయశేఖర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు ఆర్థికంగా, సామాజికంగా మరింత ఎదగాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అందుకు తమ వంతుగా మాల మహానాడు వారి సమస్యలపై ఎల్లప్పుడూ పోరాడుతుందని స్పష్టం చేశారు. కడప జిల్లాకు సంబంధించి నియోజకవర్గ యువజన అధ్యక్షులు, కార్యదర్శులను ఏకగ్రీవంగా నియమిస్తున్నట్లు చెప్పారు. ఏపి మాల మహానాడు యువజన విభాగం అధ్యక్షులు జాకబ్ దినేష్ మాట్లాడుతూ నియోజకవర్గ యువజన కమిటీలు సమర్థవంతంగా పనిచేయాలని కోరారు. సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందించాలని సూచించారు. నియోజకవర్గ యూత్ వింగ్ కమిటీలలో ఏపి మాల మహానాడు జమ్మలమడుగు నియోజకవర్గ యూత్ ప్రెసిడెంట్‌గా జాకబ్ దీపక్, కడప నియోజకవర్గ ప్రెసిడెంట్‌గా రెండుల ఎలిషేవర్ మణి కుమార్, ఉపాధ్యక్షులుగా ఎం.తేజ, ప్రధాన కార్యదర్శిగా వజ్రా శ్యామ్ ప్రభు ధీరజ్, కమలాపురం ప్రెసిడెంట్‌గా ప్రవీణ్‌కుమార్ నియమితులయ్యారు. ప్రొద్దుటూరు నియోజకవర్గ యూత్ ప్రెసిడెంట్‌గా ఎన్నోస్, ఉపాధ్యక్షులుగా మనో ప్రశాంత్, బద్వేల్ ప్రెసిడెంట్‌గా ప్రసన్న, పులివెందుల ప్రెసిడెంట్‌గా దాస్తర్ గణారాయక్, ఎర్రగుంట్ల టౌన్ ప్రెసిడెంట్‌గా విష్ణువర్ధన్‌ను నియమించారు. అనంతరం నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్ష కార్యదర్శులకు నియామక పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఏపి మాల మహానాడు స్టేట్ కన్వీనర్ విన్సెంట్, రాయలసీమ ప్రెసిడెంట్ సురేష్, కడప జిల్లా అధ్యక్షులు భాస్కర్ మాలమహానాడు ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రారంభానికి నోచుకోని షాదీ మహల్

ఆశగా ఎదురు చూస్తున్న ముస్లిమ్ మైనార్టీలు

ప్రజాశక్తి-బి.కొత్తకోట

ముస్లిమ్ మైనార్టీల సౌకర్యార్థం స్థానిక పిటియం రోడ్డులో నిర్మించిన షాదీమహల్‌కు పట్టిన గ్రహణం ఇప్పటికైనా వీడేనా అని ముస్లిమ మైనార్టీలు ప్రజలు చర్చించుకుంటున్నారు. రాష్ట్రంలో ఇప్పుడు ప్రభుత్వం మారింది కాబట్టి అన్నింటి లాగే ఈ షాదీమహల్ పూర్తి కావడానికి మంచి రోజులు వస్తాయేమోనని అందరూ ఆశక్తి ఎదురుచూస్తున్నారు. బి.కొత్తకోట పట్టణంలో 15 వేల మంది ముస్లిం మైనారిటీ జనాభా ఉంది. వారి వివాహాది శుభకార్యాలు నిర్వహించడం కోసం బీరంగి రోడ్డులో చిన్నపాటి కమ్యూనిటీ హాలు ఉండేది. ముస్లింల అభ్యర్ధన మేరకు 2018లో అప్పటి టిడిపి ఎమ్మెల్యే శంకర్ యాదవ్ రూ.50 లక్షలు మంజూరు చేయించి పిటిఎం రోడ్డులో నూతన షాదీమహల్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. నిర్మాణమైతే పూర్తయిందికానీ మౌలిక వసతులు పూర్తి కాలేదు. తర్వాత అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వంలో షాదీమహల్ పూర్తి నిర్మాణానికి ఎటువంటి చర్యలు చేపట్టలేదు. మరల టిడిపి కూటమి అధికారంలోకి రావడంతో ఈ ప్రభుత్వంలోనైనా షాది మహల్ వినియోగంలోకి వచ్చేలా అధికారులు కృషి చేయాలని ముస్లిమ మైనార్టీ నాయకులు కోరుతున్నారు. ఎంపి ల్యాడ్స్ నిధులు రూ.6 లక్షలు మంజూరు చేశారని, భవనానికి విద్యుత్, నీటిసౌకర్యం, మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాలని భావించారు. నిధులైతే విడుదలయ్యాయి కానీ పనులు చేపట్టలేదని, ఏళ్ల తరబడి భవనం వినియోగంలోకి రాకపోవడంతో క్రమంగా శిథిలావస్థకు చేరుతోందని అన్నారు. షాదీ మహల్ కమిటీ సభ్యులు ఈ విషయంపై సంబంధించిన అధికారిణి కోరగా కొద్దిరోజుల్లో స్పష్టత వస్తుందని ,షాదీమహల్‌కు మంజూరైన నిధులను వినియోగించక పోవడం వాస్తవమేనని అన్నారు. నాన్ స్టార్టెడ్ లిస్టులో అయితే చూపించాం కానీ రుద్ద కాలేదని అన్నారు. నిధులు ఏమయ్యాయనే విషయమై కొద్దిరోజులలో సమాచారం వస్తుందని తెలిపారు. .ప్రభుత్వం అదనపు నిధులు మంజూరు చేస్తే పనులు పూర్తి చేసి షాదీమహల్ ప్రారంభానికి నోచుకుంటుందని పంచాయతీ అధికారులు తెలుపుతున్నారు.

ప్రారంభానికి నోచుకోని షాదిమహల్

సమాజాభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

పుల్లంపేట:వెంకటసుబ్బయ్య దంపతులను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

పజాశక్తి-పుల్లంపేట

మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భౌతిక శాస్త్రం బోధిస్తున్న ఉపాధ్యాయులు వెంకట సుబ్బయ్య ఉద్యోగ విరమణ పొందారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు సన్మాకార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాఠశాల చైర్మన్ పసుపులేటి వెంకటరమణ పాల్గొని ఉపాధ్యాయులతో వెంకటసుబయ్య దంపతులను దుశ్శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వెంకట రమణ మాట్లాడుతూ ఉపాధ్యాయుడు కొవ్వొత్తిలాంటివాడని తాను కరుగుతూ కూడా ఇతరులకు దారి చూపే గుణం కలిగిన ఏకైక వ్యక్తి ఉపాధ్యాయుడని కొనియాడారు. ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయులు సమాజ సేవలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సమాజ అభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో గొప్పదని పేర్కొన్నారు. 35 సంవత్సరాలుగా ఎంతోమంది విద్యార్థులను ఉన్నత స్థాయిలోకి చేర్చడానికి కృషి చేసిన వెంకటసుబ్బయ్యకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. పదవీ విరమణ ఉపాధ్యాయుడు వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ తాను 1989వ సంవత్సరంలో ఉపా ధ్యాయ వృత్తిలో రైల్వే కోడూరు మండలం అయ్యల వారి పల్లి తమ మొట్టమొదటి ఉపాధ్యాయ వృత్తిలో పాఠశాలలో చేరడం జరిగిందని తెలిపారు. తాను రైల్వే కోడూరు, ఓబులవారిపల్లి, రాజంపేట, నందలూరు, చివరిగా పుల్లంపేట మండలంలోని అనంతంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ఫిజిక్స్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తూ ఉద్యోగ విరమణ పొందడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం ఉపాధ్యాయుడు వెంకటసుబ్బయ్య దంపతులను సహచర ఉపా ధ్యాయులు, బంధువులు, విద్యార్థులు, శాలువాలతో పూలదండలతో ఘనంగా సత్కరించారు. కార్యక్ర మంలో ప్రధానోపాధ్యాయులు జయలక్ష్మి, ఉపాధ్యాయులు, బంధుమిత్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణలో పాల్గొన్న డిఎఫ్‌ఒ

ప్రజాశక్తి-చిట్వేలి : మండల పరిధిలోని స్థానిక అటవీ శాఖ కార్యాలయంలో ఆదివారం అటవీశాఖ అధికారి ధీరజ్ ఆధ్వర్యంలో యెటి రాజారాం పదవీ విరమణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిఎఫ్ఒ నాగమల్లేశ్వరి, సుభం పాల్గొన్నారు. రాజారాం పదవీ విరమణ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ అటవీశాఖలో ఉద్యోగం చేస్తూ విరమణ అయిన ప్రతి ఉద్యోగికి మొక్కల పెంపకం మీద ప్రీతి ఎక్కువగా ఉంటుందని అన్నారు. నిత్యం అటవీ ప్రాంతంలో సంచరిస్తూ వివిధ రకాల మొక్కలను పర్యవేక్షిస్తూ, అడవిని అగ్ని నుంచి కాపాడుతూ, అందులో సంచరించే వివిధ రకాల జంతువులను కంటికి రెప్పలా కాపాడుతూ వారి విధులను నిర్వర్తించడం ఎంతో ఆనందంగా ఉంటుందన్నారు. అలాంటి బాధ్యతల నుంచి తప్పుకోవడం బాధాకరంగానే ఉంటుందన్నారు.అనంతరం స్థానిక అటవీ శాఖ అధికారి ధీరజ్ మాట్లాడుతూ తూర్పు వైపు ఉన్నటువంటి చలివేంద్రం బీట్‌లో రాజారాం విధులు సక్రమంగా నిర్వహించే వారని, వేసవికాలంలో కూడా అడవిని అగ్ని ప్రమాదాల నుంచి ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తూ కాపాడారని అన్నారు. కార్యక్రమంలో సెక్షన్ ఆఫీసర్ శ్రీనివాసులు, ఎఫ్‌బిఒ సావిత్రి, వెంకటసుబ్బయ్య, ఎఫ్ఎస్ఒ సుధాకర్ అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా హెచ్ఎం ఉద్యోగ విరమణ

పెద్దమండ్యం: మండలంలోని పాపేపల్లి పంచాయతీ ఎల్లంవారిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు గా విధులు నిర్వహిస్తున్న కె.పెద్దరెడ్డెప్ప పదవి విరమణ సన్మానం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఇఒ మనోహర్, రామకృష్ణ మాట్లాడుతూ 1988సంవత్సరంలో ఉపాధ్యాయుడిగా నిమ్మలపల్లి మండలం లోచేరి ఆతరువాత 1989లో తంబళ్లపల్లి మండలం, 2005 కలకడ, 2013 రేణికుంట, 2019 లో రామకుప్పం మండలంలోనూ 2023లో పెద్దమండ్యం మండలం ఎల్లం వారిపల్లి హైస్కూల్‌లో ప్రధానోపాధ్యాయులు విధులు నిర్వహించారు. కార్యక్రమంలో కలిచర్ల జడ్‌పి హైస్కూల్ హెచ్ఎం రామచంద్ర, పెద్దమండ్యం హెచ్ఎం అమీరుద్దీన్, హెచ్ఎంలు భాగ్యమ్మ, శ్రీనివాసులు, సుబ్రహ్మణ్యం, వెంకటాద్రి, రమణ, హుషికేశవ్ ఉపాధ్యాయలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రతి ఉద్యోగికి విరమణ తప్పనిసరి

ప్రజాశక్తి-కలకడ : ప్రతి ఉద్యోగికి పదవి విరమణ అనివార్యం అని మండల విద్యాశాఖ అధికారులు మునీంద్ర నాయక్ రామచంద్రారెడ్డిలు పేర్కొన్నారు. మండలంలోని కదిరాయచెరువు పంచాయతీ కదిరాయి చెరువులో ఉన్న ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తూ ఉండిన ఎర్రకోట పల్లి పంచాయతీ గొల్లపల్లికు చెందిన కుర్ర సుధాకర్‌యాదవ్ పదవి విరమణ పొందారు.అతడు వివిధ పాఠశాలలో విద్యను బోధించిన విధానాన్ని క్రమశిక్షణకు మారుపేరుగా విద్యార్థులను తీర్చిదిద్దిన తీరును వక్తలు కొనియాడారు. అనంతరం ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయుడు కుర్ర సుధాకర్‌యాదవ్ దంపతులను దుశ్శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎస్‌టియు, యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘాల నాయకులు వైవిరమణ, ఖాజాఫిర్, గోపాల్ నాయక్, ఇర్ఫాన్‌బాషా, వెంకటేశ్వర్లు, చంద్రశేఖర్, అక్రమబాషా, బసిరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కలకడ: కుర్ర సుధాకర్‌యాదవ్‌ను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

పింఛన్ల పంపిణీని పకడ్బందీగా నిర్వహించాలి

- ఎమ్మెల్యే షాజహాన్ బాషా

మదనపల్లి: సచివాలయ సిబ్బందికి సూచనలు ఇస్తున్న ఎమ్మెల్యే షాజహాన్‌బాషా

ప్రజాశక్తి-మదనపల్లి

పింఛన్ల పంపిణీని పకడ్బందీగా నిర్వహించాలని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా సచివాలయ ఉద్యోగులను ఆదేశంచారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు పెంచిన ఎన్‌టిఆర్ భరోసా పింఛన్ రూ.3వేల నుంచి రూ.4వేలతో పాటు ఏప్రిల్, మే, జూన్ నెలలతో కలిపి మొత్తం రూ.7వేలు అదిస్తున్నారని అన్నారు. సోమవారం ఉదయం 6గంటలకు సిఎం చంద్రబాబు విజయవాడలో ప్రారంభిస్తారని చెప్పారు. మదనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 35 వార్డుల్లో లబ్దిదారులకు వారి ఇంటి వద్దనే సచివాలయ సిబ్బంది ద్వారా ఉదయం 6 గంటల నుంచి పింఛన్ పంపిణీని నిర్వహించాలన్నారు. ఇందులో సచివాలయం సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. సమావేశంలో కమిషనర్ ప్రమీల, సచివాలయ అడ్మిన్ సిబ్బంది పాల్గొన్నారు.**రామసముద్రం :** మండలంలోని చెంబకూరు పంచాయితీలోని మచ్చువారిపల్లి గ్రామంలో అమ్మవారి పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే షాజహాన్‌బాషా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు వేళ్ళనున్నట్లు తెలిపారు. మండలంలోని అన్ని పంచాయతీలలో నాయకులు కలసికట్టుగా పనిచేసి ప్రతి గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడచేటట్లు చొరవ చూపాలని తెలిపారు. అనంతరం చీర్లపల్లి గ్రామ ప్రజలు గ్రామంలో చాలా కాలంగా త్రాగునీటి సమస్య ఉన్నట్లు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. తక్షణమే ఎమ్మెల్యే స్పందించి సంబంధిత అధికారిని రెండు రోజుల్లో సమస్య పరిష్కారం చేయాలని ఆదేశించారు. అలాగే నేడు ఆయా పంచాయతీలలో నాయకులు కలసికట్టుగా పెన్షన్లు పంపిణీ చేసి అవ్వా తాతల మోములో చిరునవ్వు చూడాలని తెలిపారు. టిడిపి కుటుంబ సభ్యులు అందరూ సచివాలయ సిబ్బందితో కలిసి నేడు ఉదయం 6 గంటల నుండి పెన్షన్ మొత్తాన్ని లబ్ధిదారులకు అందించుటకు సహకరించి ఈ కార్యక్రమాన్ని ఒక వేడుక లాగా నిర్వహించాలని తెలిపారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు విజయ్ కుమార్ గౌడ్, నాదెళ్ల విద్యా సాగర్, మాజీ అధ్యక్షులు కృష్ణంరాజు, సర్పంచ్ వెంకటరమణ మాజీ సర్పంచ్ తిప్పన్న, మాజీ ఎంపీటీసీ చలపతి నాయుడు, జనసేన మండల అధ్యక్షులు చంద్రశేఖర్, జగన్నాధ,కె. వెంకటరమణ, మంజునాథ్, ఆనంద్, రామ్మూర్తి, రమణా, రాజేష్ స్వామి, ,మేస్త్రీ హరి పాల్గొన్నారు.

విభిన్నప్రతిభావంతులకు దుప్పట్లు అందజేత

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

స్థానిక నవత లాడ్జి వద్ద వస్త్రవ్యాపారం నిర్వహిస్తూ ఇటీవలే మరణించిన టీవీ సుబ్బారావు పుట్టినరోజును పురస్కరించుకొని ఆదివారం ఆయన కుమారుడు తలపుల సుగుణాకర్ ముద్దనూరు రోడ్డులోని వికలాంగుల కార్యాలయంలో ఏర్పాటుచేసిన ఒక కార్యక్రమంలో దినేష్, సుగుణాకర్ తదితరుల చేతుల మీదుగా దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం సుబ్బారావు ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలపాటు మౌనం పాటించారు. కార్యక్రమంలో విభిన్నప్రతిభావంతుల నెట్ వర్క్ రాష్ట్ర అధ్యక్షులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, కార్యవర్గ సభ్యులు సిద్ధారెడ్డి, ప్రసాద్, గుప్తా మెడికల్స్ యజమాని మేడం దినేష్ కుమార్ గుప్తా, తలపుల సుగుణాకర్ పాల్గొన్నారు.

అలరించిన వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలు

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

పట్టణంలోని డాక్టర్ వైయస్ఆర్ ఉలిమెల్ల లేక్ ఫ్రంట్‌లో ఆదివారం నిర్వహించిన వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను అలరించాయి. మానస–గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు, నంది అవార్డ్ గ్రహీత మానస నృత్య కళా కేంద్రం, ధర్మవరం వారి శిష్య బృందంచే శాస్త్రీయ, పాశ్చాత్య నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో నృత్య గురువు మానస, పరిపాలనా అధికారి సుధాకర్, సిబ్బంది పాల్గొన్నారు,

టి -20 ప్రపంచ కప్ గెలుపుపై సంబరాలు

ప్రజాశక్తి - సింహాద్రిపురం

ఇండియా వర్సెస్ దక్షిణా ఆఫ్రికా మధ్య జరిగిన టి–20 వరల్డ్ కప్ ఉత్కంఠ పోరులో ఇండియా ఏడు పరుగుల తేడాతో విజయం సాధించడంతో యువత సంబరాలు జరుపుకున్నారు. ఆదివారం మండల కేంద్రమైన సింహాద్రిపురంతో పాటు పలు గ్రామాల్లో యువత కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. జయహో భారత్, భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేసుకుంటూ యువత కేరింతలు కొట్టారు. పలు చోట్ల యువకులు ఉత్సాహంగా తమ ఆనందాన్ని ఒకరికొకరు పంచుకున్నారు.

అన్నదానం, బియ్యం వితరణ

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

లింగాల సమీపంలోని దీనబంధు ఆశ్రమంలో ఉన్న బుద్ధి మాంద్యులకు కొంగనపల్లి కుటుంబ సభ్యులు ఆదివారం అన్నదానం చేశారు. పులివెందులలోని అంకాలమ్మ పేటకు చెందిన కొంగన్నపల్లి వెంకట నారాయణ, కొంగనపల్లి లక్ష్మి నారాయణమ్మ మూడవ వర్ధంతి సందర్భంగా వారి కుమారుడు, కోడలు కొంగనపల్లి శ్రీనివాసులు, కృష్ణవేణి అన్నదానం చేశారు. అలాగే ఆశ్రమ నిర్వాహకులకు 50కేజీలు బియ్యం అందించారు. కార్యక్రమంలో మనవుడు కొంగణపల్లి వెంకటసాయి కిషోర్, మనవరాళ్ళు కె.విద్య, కె.దివ్య, ముని మనవడు కె.వెంకట్ లోహిత్ సాయి పాల్గొన్నారు.

సినీనటుడు తేజతో జెఎసి సభ్యులు

మైనార్టీ జెఎసి సేవలు అభినందనీయం

ప్రజాశక్తి-కలికిరి

మైనార్టీ జెఎసి సేవలు అభినందనీయమని చిత్తూరు కుర్రాడు, సినీ నటుడు తేజ అన్నారు. ఆదివారం మైనారిటీ జెఎసి అధ్యక్షులు హనీఫ్ ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా తేజ మాట్లాడుతూ కరోనా సమయంలో కులమతాలకు అతీతంగా మృతి చెందిన మృతదేహాలను ఖననం పాటు పేదలు, అనాథలు, అభాగ్యులకు ఆహారాన్ని అందించి అండగా నిలిచారని అన్నారు. పేదల వివాహాలకు, వైద్యం కోసం ఆర్థిక సాయం చేసి జెఎసి సభ్యులు ఔదార్యాన్ని చాటుకున్నారని అన్నారు. కలికిరి ధరణి హోటల్లో రాష్ట్ర రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు పులి సత్యనారాయణరెడ్డి, ఆ సంఘం సభ్యులు తేజను ఘనంగా సన్మానించారు. మైనార్టీ జెఎసి అధ్యక్షుడు హనీఫ్ హనీఫ్ వారి సభ్యులు తేజను శాలువ తో కప్పి ఘనంగా సన్మానించారు.

పింఛను పంపిణీని విజయవంతం చేయండి : ఎంపిడిఒ

ప్రజాశక్తి-కలికిరి

పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో అధికారులు, నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని ఎంపిడిఒ రామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమవారం నూతన ప్రభుత్వం అందించే వృద్ధాప్య, వితంతు, విభిన్న ప్రతిభావంతులకు పింఛన్ పంపిణిని ఎమ్మెల్యే నల్లారి కిషోర్‌కు మార్‌రెడ్డి ఆధ్వ ర్యం లో మండలంలో నిర్వహించ బడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలస్థాయి అధికారులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ప్రభుత్వం ఆదేశానుసారం సోమవారం అర్హులైన ప్రతి ఒక్కరికి నాలుగు వేలతో పాటు ఏప్రిల్, మే, జూన్ నెలలోని 1000 రూపాయలు కలిపి రూ.7వేలు అర్హులందరికీ అందిస్తామని చెప్పారు.

ఉదయం 6 గంటల నుంచే..

సింహాద్రిపురం:ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా పింఛన్లను సోమవారం ఉదయం 6 నుంచే ప్రారంభిస్తామని ఎంపీడీవో సల్మాన్‌రాజ్ పేర్కొన్నారు. ఆ మేరకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇప్పటికే గ్రామస్థాయిలో పెన్షన్ లబ్ధిదారుల మ్యాపింగ్ పూర్తయిందన్నారు. లబ్ధిదారులు తమ ఆధార్ కార్డును అందుబాటులో ఉంచుకొని ఇంటి వద్ద ఉండాలన్నారు. పెన్షన్లను సచివాలయ సిబ్బంది పంపిణీ చేస్తారని ఆయన వివరించారు.

– ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను సోమవారం టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి(బీటెక్ రవి) ఆధ్వర్యంలో లాంఛనంగా ప్రారంభించనున్నట్లు మండల టిడిపి నాయకులు మారెడ్డి జోగిరెడ్డి, పుప్పాల శ్రీధర్‌రెడ్డి తెలిపారు. పులివెందుల నియోజకవర్గంలోని సింహాద్రిపురం, తొండూరు మండల కేంద్రంలో, పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని జెండామాను వీధిలో సోమవారం ఉదయం 6 గంటల నుంచి 10 గంటల వరకు పెంచిన పింఛన్లను లబ్ధిదారులకు ఇవ్వనున్నట్లు వారు తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా పెరిగిన పింఛన్ రూ.4000తోపాటు ఏప్రిల్, మే, జూన్ నెలలకు సంబంధించి అదనంగా మరో రూ.3 వేలుతో కలిపి రూ. 7వేలు లబ్ధిదారులకు బిటేక్ రవి నేరుగా అందించనున్నట్లు తెలిపారు.

'మానవత' నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం

ప్రజాశక్తి-చిట్వేలి

స్థానిక సాయి వికాస్ పాఠశాలలో ఆదివారం మానవత స్వచ్ఛంద సేవా సంస్థ కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేంద్ర కమిటీ డైరెక్టర్ రెడ్డన్న విచ్చేశారు. సందర్భంగా మాట్లాడుతూ ఈ మానవత స్వచ్ఛంద సేవ సంస్థ మండలంలో ఏర్పడి తక్కువ సమయంలోనే ఎంతోమంది సభ్యత్వాలు నమోదు చేసుకొని, మానవత దృక్పథంతో సేవ చేయడంలో ముందుకు రావడం ఎంతో ఆనంద దాయమన్నారు. మున్ముందు మానవతా సేవా సంస్థ ద్వారా ఎన్నో కార్యక్రమాలు చేపట్టి ఆపదలో ఉన్న వారికి ఉపయోగపడేలా అందరూ కృషి చేయాలని అన్నారు. అనంతరం శాఖ కార్యవర్గ సభ్యులు, అధ్యక్షులుగా కుంభగిరి మునిరావు, కార్యదర్శిగా కరీంభాయి సాయిరాం, కోశాధికారిగా తురక రంగారెడ్డి, గౌరవ డైరెక్టర్ బోర్డు సభ్యులు తిరుమల విశ్వనాథం, కో–చైర్మన్ గుత్తి నరసింహ, కన్వీనర్ దొడ్లవాగు శ్రీనివాసులు, గౌరవ డైరెక్టర్ చౌడవరం సురేంద్ర, సమ్మిట వీరాంజనేయులును ఎన్నుకున్నారు. అనంతరం వారి దగ్గర ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో చిట్వేలి మానవత శాఖ సభ్యులు పాల్గొన్నారు.

ప్రమాణం చేస్తున్న మానవత నూతన కమిటీ సభ్యులు

ఎంహెచ్ స్మారక ఉత్తమ జర్నలిస్టు అవార్డు-2024

ఎంట్రీలకు ఆహ్వానం

ప్రియమైన మిత్రులారా!

ప్రజాశక్తి దిన పత్రిక వ్యవస్థాపక సంపాదకులు మోటూరు హనుమంతరావు స్మృత్యర్థం పాత్రికేయ రంగంలో ఉత్తమ కృషి చేసిన జర్నలిస్టులను సత్కరించేందుకు ఎంహెచ్ స్మారక ఉత్తమ జర్నలిస్టు అవార్డును నెలకొల్పి రెండు దశాబ్దాలు దాటింది. కోవిడ్ కాలం మినహా ప్రతి యేటా క్రమం తప్పకుండా ఈ పురస్కారాన్ని ప్రజాశక్తి సాహితీ సంస్థ అందజేస్తూ వస్తున్నది. 2024 సంవత్సరానికి ఉత్తమ జర్నలిస్టు అవార్డు కోసం ఎంట్రీలను ఆహ్వానిస్తున్నది. సీనియర్ పాత్రికేయులు తెలకపల్లి రవి అధ్యక్షతన నాగార్జున యూనివర్సిటీ జర్నలిజం విభాగం అధిపతి ప్రొఫెసర్ జి అనిత, సీనియర్ జర్నలిస్టు నల్లి ధర్మారావుతో కూడిన త్రిసభ్య కమిటీ ఈ ఏడాది అవార్డు కోసం ఏదేని అంశంపై మానవాసక్తికర వార్తా కథనాలను ఎంట్రీలుగా ఆహ్వానించాలని నిర్ణయించింది. 2023 మే 1నుంచి 2024 జూన్ 18వ తేదీ వరకు తెలుగు దిన పత్రికల్లో ప్రచురితమైన మానవాసక్తికర కథనాలను మాత్రమే పంపాలి. ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన జర్నలిస్టులు ఎంట్రీలు పంపవచ్చు. ఎంట్రీతోపాటు ఇది నా సొంత రచన, ఎవరినీ అనుకరించినది కాదు అని స్వీయ ధ్రువీకరణ పత్రం జతచేసి పంపాలి. ఒక వ్యక్తి రెండు కథనాలకు మించి పంపకూడదు. తమ దృష్టికి వచ్చిన ఇతరుల కథనాలను ఎవరైనా సూచించవచ్చు కూడా. ప్రజాశక్తి సంస్థ జర్నలిస్టులు ఈ విభాగంలో పంపనవసరం లేదు. ఎంట్రీలు 2024 జులై 18 నాటికల్లా మాకు అందేట్లు చూడాలి. కవర్‌పై 'ఎం హెచ్ స్మారక ఉత్తమ జర్నలిస్టు అవార్డు–2024 కోసం' అని స్పష్టంగా పేర్కొనాలి. ఇ-మెయిల్ ద్వారా కూడా పంపవచ్చు. అవార్డు విజేతకు 2024 ఆగస్టులో జరిగే ఎంహెచ్ స్మారకోపన్యాస సభలో జ్ఞాపిక, రూ.10 వేలు నగదు ఇచ్చి సముచిత రీతిలో సత్కరించడం జరుగుతుంది.

ఎంట్రీలు పంపాల్సిన చిరునామా

ప్రజాశక్తి సాహితీ సంస్థ,
ప్రజాశక్తి భవనం, అమరారెడ్డి కాలనీ,
తాడేపల్లి, గుంటూరు జిల్లా,
పిన్‌కోడ్–522501, ఇ మెయిల్
అడ్రస్: psmhaward@gmail.com

కార్యదర్శి
(ఎంవిఎస్ శర్మ)
ప్రజాశక్తి సాహితీ సంస్థ

ప్రజాశక్తి
ప్రతి అక్షరం-ప్రజలపక్షం
వైద్యరంగ
ప్రత్యేక సంచిక
ఎడివిటి ఫీచర్ -వైఎస్ఆర్/అన్నమయ్య
01.07.2024 సోమవారం

డాక్టర్స్ డే శుభాకాంక్షలు

ఆరోగ్యమే - మహాభాగ్యము

పవిత్రమైన వైద్య వృత్తిలో పనిచేస్తూ...
ప్రజలకు తమ సేవలను అందిస్తూ....
వృత్తినే దైవంగా
బావించి పనిచేస్తున్న
వైద్యులందరికీ
డాక్టర్స్ డే శుభాకాంక్షలు

Dr.M.Sureswara Reddy
Professor & HOD
Emergency Medicine
G.G.H., Kadapa,
YSR Dist.

వైద్యులకు ఆదర్శం

బిసి రాయ్

నేడు జాతీయ వైద్యుల దినోత్సవం

సమాజంలో ఉన్న వృత్తులూ దేనికదే ప్రత్యేకతను కలిగి ఉన్నాయి. వైద్య వృత్తి మాత్రం మిగతా వాటికి భిన్నంగా పవిత్రమైనదిగా చెప్పవచ్చు. ఎందుకంటే మరణపు చివరిటంచులదాకా వెళ్లిన వారి ప్రాణం నిలిపే శక్తి వైద్యునికే ఉంది. ఈ ప్రాణదాతల కోసం కేటాయించినదే 'డాక్టర్స్ డే'. మన సంప్రదాయాలు, సంస్కృతుల్లో భాగంగా పండగలు ఎలా నిర్వహించుకుంటున్నామో అలాగే ప్రత్యేక దినోత్సవాలను జరుపుకోవాల్సిన అవసరం ఉంది. వీటిద్వారా గత స్మృతులను గుర్తు చేసుకుని దినోత్సవాల ప్రాధాన్యతను భావితరాలకు స్ఫూర్తిగా అందించాల్సిన బాధ్యత మనపై ఉంది. మానవసేవే పరమావధిగా సాగే వైద్యవృత్తిలో ఎంతగా సేవానిరతి కలిగి ఉంటే అంతటి గొప్ప వైద్యునిగా గుర్తింపు లభిస్తుంది. అలాంటి వారు చరిత్రలో స్థిరస్థాయిగా నిలిచి కీర్తి పొందుతారు. అలాంటి వ్యక్తే డాక్టర్ బిదన్ చంద్రరాయ్ (బిసిరాయ్). మన దేశంలో వైద్య రంగానికి ఎనలేని సేవలందించారు. వైద్య రంగానికే వన్నె తెచ్చారు. ఆయన జన్మదినం, మరణించిన రోజు ఒకే తేదీ కావడం గమనార్హం. అదే జులై ఒకటి.. ఆయన సేవలకు గుర్తుగా ఆ రోజున డాక్టర్స్‌డే నిర్వహించుకుంటున్నాం. (మిగతా 2లో)

డాక్టర్స్ డే శుభాకాంక్షలతో...

వైద్య వృత్తిలో విశిష్ట సేవలందిస్తూ అందరి మన్ననలు పొందుచున్న డాక్టర్ మిత్రులకు, శ్రేయోభిలాషులకు మరియు పట్టణ ప్రజలందరికీ డాక్టర్స్ డే శుభాకాంక్షలు

డా॥ వై.హరీష్‌కుమార్
MBBS, DNB (NIMS),
D.M.Gastroenterology

డా॥ ఎన్.కాత్య
MBBS, MS OBGY
Fellow in IVF (Mumbai), Fellow in Laparoscopy (Pune)

గ్యాస్ ట్రబుల్, కామెర్లు, లివర్ సమస్యలు, కడుపు నొప్పి, విరోచనాలు, పెంక్రియాస్ సమస్యలతో బాధపడుతున్నారా!
ఐతే సంప్రదించండి
ప్రముఖ గ్యాస్ట్రో ఎంటిరాలజిస్ట్

సంతానలేమితో బాధపడుతున్నారా!
ఐతే సంప్రదించండి!
ఎందరికో మాతృత్వాన్ని ప్రసాదించిన
ప్రముఖ ఇన్‌ఫెర్టిలిటీ స్పెషలిస్ట్

మా హాస్పిటల్ నందు * STAR HEALTH * MEDIASIST TPA * MDINDIA TPA * FHPL TPA * GHPL TPA * HDFC ERGO * PARAMOUNT TPA * EAST WEST TPA * TATA AIG Insurance * Go Digit * SBI General Insurance మొదలగు ఇన్సురెన్స్ కంపెనీలకు "క్యాష్ లెస్" సౌకర్యం కలదు.

అపాయింట్‌మెంట్ మరియు వివరముల కొరకు సంప్ర: 8886011100

డా॥ నాగలక్ష్మి స్పెషాలిటి హాస్పిటల్

గాంధీ రోడ్, ప్రొద్దుటూరు.

డాక్టర్స్ డే శుభాకాంక్షలతో...

వైద్య వృత్తిలో విశిష్ట సేవలందిస్తూ అందరి మన్ననలు పొందుచున్న డాక్టర్ మిత్రులకు, శ్రేయోభిలాషులకు మరియు పట్టణ ప్రజలందరికీ డాక్టర్స్ డే శుభాకాంక్షలు

మల్లి హాస్పిటల్

*మా మల్లి హాస్పిటల్‌లో శ్రీ నాగన్న (రిటైర్డ్ హెచ్.డబ్ల్యు.ఒ)
*లక్ష్మీదేవి, పద్మావతి మెమోరియల్ హాస్పిటల్‌లో పిల్లలకు, పెద్దలకు కామన్‌గా వచ్చే జలుబు, దగ్గు, జ్వరం, డెంగ్యూ, మలేరియా మొదలగు వ్యాధులకు చూడబడును.
*అన్ని వ్యాధులకు 24 గం॥లు చూడబడును.
గుండెకు ప్రత్యేక పరికరాలు కలవు. *ల్యాబ్ సౌకర్యం కలదు.
*కిడ్నీ వ్యాధులకు ప్రత్యేకంగా చూడబడును.
*తేలు, పాము కాటుకు, కామెర్లకు మందు ఇవ్వబడును.

ఈ అవకాశాన్ని మండల ప్రజలు వినియోగించుకోవాలని కోరుతున్నాము.

డాక్టర్‌ను సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు :
9550800609, 7702868507.

Dr.K.V.S.
Mallikarjuan Swamy
B.H.M.S. Adv.P.G.D-EMC
(Osmania)
Reg.No.6651
Ex.Medical Officer in
Bollineni Super
Speciality Hospital,
Nellore,

హోమియో చికిత్సతో
మెరుగైన ఆరోగ్యం

ప్రముఖ హోమియోపతి వైద్య నిపుణులు విక్రాంత్ తేజ

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

హోమియోపతి మందుల ద్వారా ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవచ్చని ప్రముఖ హోమియోపతి వైద్య నిపుణులు డాక్టర్ విక్రాంత్ తేజ తెలిపారు. సోమవారం డాక్టర్స్‌డే సందర్భంగా విక్రాంత్ తేజ 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ.. హోమియోపతి ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యంలో ఉన్న ఒక వైద్య పద్ధతిగా పేర్కొన్నారు. ముఖ్యంగా భారత దేశంలో దీనికి లభిస్తున్న ప్రాచుర్యం ప్రపంచంలో మరెక్కడా లేదంటే అతిశయోక్తికాదన్నారు. ఈ పద్ధతి సుమారు 200 ఏళ్ల నుంచి వాడుకలో ఉందన్నారు. హోమియోపతి పితామహుడు డాక్టర్ శామ్యూల్ హానిమెన్ జయంతి సందర్భంగా ప్రతి సంవత్సరం ఏప్రిల్ 10న ప్రపంచ హోమియోపతి దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. ఏదైన సమస్య మొదలైనప్పుడు మొదటి దశ నుంచి కూడా హోమియోపతి మందులు తీసుకుంటే మంచిదన్నారు. మానసిక వ్యాధులు దూరం చేయడానికి హోమియోపతిలో మందులున్నాయన్నారు. సీజనల్ వ్యాధులను కూడా దూరం చేసుకోవచ్చున్నారు. ఇదివరకే ఉన్న వ్యాధులకు ఇంగ్లీష్ మందులు వాడుతున్నట్లయితే ఎలాంటి సందేహం లేకుండా హోమియోపతి మందులు వాడవచ్చున్నారు. ఇతర మందులు తీసుకున్నా ఏ ఆహారమైన తిన్న తర్వాత ఒక గంట అనంతరం హోమియో ఔషధాలు తీసుకోవచ్చున్నారు. హోమియోపతి ద్వారా సమస్య తగ్గడానికి కొంత సమయం పట్టవచ్చుగానీ.. వ్యాధిని పూర్తిగా మూలాల నుంచి నిర్మూలిస్తుందన్నారు. మద్యపానం, గుట్కా, ధూమపానం చేయని ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించే వ్యక్తులపై హోమియోపతి ప్రభావం త్వరగా కనిపించడమే కాకుండా ఫలితం మంచిగా ఉంటుందని డాక్టర్ విక్రాంత్ తేజ వివరించారు.

ఆక్యుపంక్చర్ వైద్యంతో... ఆరోగ్యవంతమైన జీవితం

- సీనియర్ ఆక్యుపంక్చరిస్ట్, ఫిజియోథెరపిస్ట్ అండ్ ఫిట్‌నెస్ ఎక్స్‌పర్ట్ డాక్టర్ గిరీష్ దేవపురం

కడప అర్బన్: ఆక్యుపంక్చర్ వైద్యంతో... ఆరోగ్యవంతమైన, సుఃఖమయమైన జీవితాన్ని కొనసాగించవచ్చని సీనియర్ ఆక్యుపంక్చరిస్ట్, ఫిజియోథెరపిస్ట్ అండ్ ఫిట్‌నెస్ ఎక్స్‌పర్ట్ డాక్టర్ గిరీష్ దేవపురం అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా ఆయన ప్రజాశక్తితో మాట్లాడారు. తమ ఆసుపత్రిలో ఆక్యుపంక్చర్, ఫిజియోథెరపీ, వెయిట్‌లాస్, డైట్, న్యూట్రిషన్ ప్రత్యేకతలన్నారు. వీటితో పాటు నడుము, మెడ, మోకాలు, మడమ, ఆస్టియో ఆర్థరైటిస్, రుమటైడ్ ఆర్థరైటిస్, సయాటిక, భుజం, టెన్నిస్ ఎల్బో, ఆంకిలోజింగ్ స్పాండిలోసిస్, మైగ్రేన్, తలనొప్పి, పక్షవాతం, పారాప్లీజియా, ఫేషియల్ పాల్సీ (బెల్స్ పాల్సీ), ఫుట్‌డ్రాప్, రిస్ట్‌డ్రాప్, రైటర్స్ క్రాంప్స్, కార్పల్ టన్నెల్ సిండ్రోమ్, అవాస్కులర్ నెక్రోసిస్, నిద్రలేమి, ఫిట్స్, హార్మోనల్ ఇన్‌బ్యాలెన్స్, ఆస్తమా, ఎలర్జీ, సైనసైటిస్, న్యూరాల్జియా, మయాల్జియా, సెరిబ్రల్ పాల్సీ, మెంటల్ రిటార్డేషన్, డయాబెటిస్ (మేనేజ్‌మెంట్), ఒబెసిటి (వెయిల్ లాస్), ఆంక్జైటీ, డిప్రెషన్, టిన్నిటస్, వర్టిగో, హైపో/హైపర్‌థైరాయిడిజమ్ మరెన్నో సమస్యలకు చికిత్స అందిస్తామని తెలిపారు. పైసమస్యలతో బాధపడేవారు ఆక్యుపంక్చర్ అండ్ ఫిజియోథెరపీ సెంటర్, ద్వారకా నగర్, శ్రీ కృష్ణఆలయం దగ్గర, డోర్ నంబరు 1/719లో సంప్రదించాలని కోరారు.

వైద్యులకు ఆదర్శం బిసి రాయ్

(మొదటిపేజీ తరువాయి) ప్రతి ఏటా జులై ఒకటో తేదీన డాక్టర్స్ డే నిర్వహిం చుకుంటున్నాం. రోగుల ప్రాణాలను కాపాడేందుకు వైద్యులు చేసే నిరంతర సేవలను గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఎంతయినా ఉంది. అనుక్షణం ఆరోగ్యాన్ని, శారీరక, మానసిక స్థైర్యాన్ని అందించే డాక్టర్లకు ఏమిచ్చినా రుణం తీర్చుకోలేం. ఆ ప్రాణదాతలు పోసే ఊపిరితో గుండెల నిండుగా కృతజ్ఞతలు నింపుకుని పదేపదే గుర్తుచేస్తూ ఉండేందుకు వారికోసం ప్రపంచమంతా ఒక రోజు కేటాయించింది. అదే ప్రపంచ డాక్టర్స్‌డే.

డాక్టర్స్‌డే చరిత్ర

జార్జియాలోని విండార్లో డాక్టర్ చార్లెస్ బి.తల్మండ్ గొప్ప వైద్యుడు. ఆయన రోగుల కోసం చేస్తున్న సేవను చూసి ఆయన భార్య బ్రౌన్‌తల్మండ్ ఆశ్చర్య పోయింది. డాక్టర్లు రోగుల కోసం తమ వ్యక్తిగత జీవితాన్ని పక్కన పెట్టి నిరంతరం వారు పడుతున్న తపన, చేస్తున్న సేవలకు గుర్తుగా వారి గౌరవార్థం సంవత్సరంలో ఒక రోజును కేటాయించింది. వారి సేవలను మననం చేసుకుంటూ కృతజ్ఞతగా శుభాకాంక్షలు చెప్పాలని భావించింది. విండార్లో 1933 మార్చి 30న తొలి డాక్టర్స్ డేను పాటించారు. ఆరోజున గ్రీటింగ్ కార్డులు పంపడం, అసువులు బాసిన డాక్టర్లకు పూలతో నివాళులర్పించటం ద్వారా తొలి డాక్టర్స్ డే నిర్వహించారు. యుఎస్‌లో 1958 మార్చి 30న డాక్టర్స్‌డే పాటిస్తూ ప్రతినిధుల సభ తీర్మానించింది.

మార్చి 30వ తేదీని నేషనల్ డాక్టర్స్‌డేగా పాటించాల్సిందిగా 1990 అక్టోబర్ 30న జార్జిబుష్ చట్టం చేశారు. మన దేశంలో భారత దేశంలో ప్రతి ఏటా జులై 1న నేషనల్ డాక్టర్స్‌డే పాటిస్తున్నాం. ప్రముఖ డాక్టర్ బిదన్‌చంద్ర రాయ్ గౌరవార్థం ఈ రోజును నిర్ణయించారు. ఈయన 1882 జులై 1న బీహార్‌లోని పాట్నా జిల్లాలో ఉన్న బకింపూర్‌లో జన్మించారు. తండ్రి పేరు ప్రకాష్ చంద్ర. బిసి రాయ్ 14వ ఏటే తన తల్లిని కోల్పోయారు.

అవివాహితుడైన డాక్టర్ బిసి రాయ్ తన ఆస్తులతో పాట్నాలో ఒక ట్రస్ట్ ఏర్పాటు చేసి సామాజిక సేవలకు దానిని అంకితం చేశారు. 1909-11 మధ్య ఇంగ్లాండ్‌లో వైద్యవిద్య పూర్తిచేసుకుని 1911లో భారతదేశానికి వచ్చి కలకత్తాలోని మెడికల్ కాలేజీలో ప్రొఫెసర్‌గా పనిచేశారు. జాదవ్‌పూర్ టిబి హాస్పటల్, ఆర్‌జి. కార్ మెడికల్ కాలేజ్, కమలా నెహ్రు హాస్పటల్, విక్టోరియా మెడికల్ ఇన్‌స్టిట్యూట్, చిత్తరంజన్ క్యాన్సర్ హాస్పటల్ మొదలగు వైద్య, ఆరోగ్య సంబంధిత సంస్థలను నెలకొల్పి వాటిద్వారా అపారమైన సేవలందించారు. 1926లో ప్రత్యేకంగా మహిళలు, పిల్లల కోసం చిత్తరంజన్ సేవాసదన్ పేరుతో వైద్యశాలను ఏర్పాటుచేసి మహిళల కోసం నర్సింగ్ శిక్షణ సంస్థను ఏర్పాటు చేశారు.

రాజకీయ రంగంలో డాక్టర్ బిసి రాయ్

1925లో రాజకీయ రంగప్రవేశం చేశారు. బారక్‌పూర్ అసెంబ్లీ నుంచి పోటీచేసి ప్రముఖుడైన "గ్రాండ్ ఓల్డ్ మ్యాన్ ఆఫ్ బెంగాల్‌గా" పేరొందిన సురేంద్రనాథ్ బెనర్జీపై గెలుపొందారు. 1922-28 మధ్య కలకత్తా మెడికల్ జర్నల్‌కు సంపాదక బాధ్యతలు నిర్వర్తించారు. 1928లో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సభ్యునిగా, కలకత్తా మేయర్‌గా, 1942లో కోల్‌కత్తా విశ్వవిద్యాలయానికి వైస్‌ఛాన్సలర్‌గానూ 1943లో మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు ప్రెసిడెంట్‌గానూ ఎన్నికయ్యారు. విద్యావైద్య రంగాల్లో ఆయన సేవలకు గౌరవార్థం 1944లో డాక్టరేట్ పొందారు. 1948 జనవరి13వ తేదీన పశ్చిమ బెంగాల్ రెండో ముఖ్య మంత్రిగా పదవి చేపట్టారు. 1961 ఫిబ్రవరి 4న ఆయనకు భారతరత్న వరించింది. భారత ప్రభుత్వం 1962లో జులై1వ తేదీన ఆయన గౌరవార్థం డాక్టర్స్‌డేగా నిర్వహించాలని ప్రకటించింది. 1976నుంచి వివిధ రంగాలలో సేవలందించిన వారికి డాక్టర్ బిసి రాయ్ పేరుమీద అవార్డులను ప్రదానం చేస్తున్నారు. నేటి వైద్యులకు, వైద్య విద్యార్థులకు డాక్టర్ బిసి.రాయ్ ఆదర్శ ప్రాయులు. ఆ మహనీయుని ఆదర్శాలను నేటి వైద్యులు ఆచరించాలని కోరుకుంటున్నాం.

ముందస్తుగా డయాబెటిస్ నివారణ, జాగ్రత్తలు

ప్రముఖ షుగర్ వ్యాధి వైద్య నిపుణులు డాక్టర్ ఎన్.శ్రీలక్ష్మి

ప్రీ డయాబెటిస్ అంటే ఏమిటి

రక్తంలో షుగర్‌ని సమతుల్యం చేసి అవసరానికి షుగర్ అందుబాటులో ఉండేలా చేయడంలో ఇన్సులిన్ అనే హార్మోన్ ప్రధాన పాత్ర వహిస్తుంది. ఇన్సులిన్ అనే హార్మోన్ మన శరీరంలో పాంక్రియాజ్ గ్రంధిలోని బీటా సెల్స్ నుంచి ఉత్పత్తి చేస్తుంది. శరీరంలో ఇన్సులిన్ ఉత్పత్తి తగ్గిన లేదా ఉత్పత్తి అయిన ఇన్సులిన్ శరీరకణాలలోకి వెళ్లకపోవడం వల్ల రక్తంలో షుగర్ లెవెల్స్ పెరుగుతాయి.

ప్రీ డయాబెటిస్

ప్రీ డయాబెటిస్ అనగా రక్తంలో షుగర్ లెవెల్ ఉండాల్సిన విలువల కన్నా కొద్దిగా ఎక్కువగా ఉండడం. (బార్డర్ లెవెల్స్) దేశంలో కానీ, ప్రపంచంలో గాని భారీ సంఖ్యలో ప్రీ డయాబెటిస్ దశలో ఉన్నవారు ఎక్కువగా ఉన్నారు. దీనికి కారణం ప్రీ డయాబెటిస్‌లో ఎలాంటి లక్షణాలు కనిపించకపోవడం.

ప్రీ డయాబెటిస్ ఎవరికి ఉండవచ్చు

కుటుంబంలో ఎవరికైనా టైప్-2 షుగర్ ఉన్నచో, అధిక బరువు (స్థూల కాయం), వయస్సు 30 సంవత్సరాలు పైబడి ఉండడం. పిసిఒడి (పాలిసెస్టిక్ ఒవేరియన్ డిసీస్) జిడిఎం (జస్ట్ రేషనల్ డయాబెటిస్) హిస్టరీ ప్రెగ్నెన్సీలో డయాబెటిస్ ఉండడం.

ప్రీ డయాబెటిస్ గుర్తించకపోవడం

ప్రీ డయాబెటిస్ దశను గుర్తించకపోవడం వలన, తగిన జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్ల, శరీరంలో షుగర్ విలువ పెరిగి టైప్-2 డయాబెటిస్ వచ్చే అవకాశం ఉంది. షుగర్ ఎక్కువైనా, తక్కువైనా లక్షణాలు

రక్తంలో షుగర్ లెవల్స్ ఎక్కువ మోతాదులో పెరగడం వల్ల త్వరగా అలసిపోవడం, దాహం వేయడం, మూత్ర విసర్జన, ఎక్కువ ఆకలి అవడం, కొందరిలో అరికాళ్లు తిమ్మిర్లు, మంటలు ఉంటాయి. మరి కొందరిలో అకాంథోసిస్ స్నైగ్రికెన్స్, అక్కడ కృడ బాహ్య శరీరం దలసరై మడతలు పడటం, మోకాళ్లు వెనుక భాగం,మోచేతులు, మోడమీద, చంకలో చూస్తాం. కొందరిలో నిద్రలేమి ఉంటుంది.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు: రోజూ 45 నుంచి ఒక గంట వరకు బ్రిస్క్ వాక్, యోగా చేయాలి.

ఆహారపు అలవాట్లలో మార్పులు

చెక్కర, సీట్లు, పాలిస్‌రైస్ తినడం తగ్గించాలి. ఎక్కువగా ఫైబర్‌రిచ్‌ఫుడ్ అంటే ఓట్స్, తృణధాన్యాలు, పనిలో ఒత్తిడిని తగ్గించుకోవడం, తగిన మోతాదులో నిద్ర పోవడం.

ఒబెసిటి/ అధిక బరువు

ఒబెసిటి, అధిక బరువు ఉండటం వల్ల షుగర్, అధిక రక్తపోటు, అధిక కొలెస్ట్రాల్, గుండె వ్యాధులు రావటానికి దోహదపడతాం. తగిన జాగ్రత్తలు పాటించి బరువు తగ్గటం వల్ల ప్రీ డయాబెటిస్ వ్యాధి తగ్గిపోతుంది. పూర్తిగా నార్మల్ అయ్యే అవకాశాలు ఎక్కువ. పైజాగ్రత్తలు పాటించడవం వల్ల ప్రీ డయాబెటిస్ వ్యాధి పూర్తిగా నయమవుతుంది.

30-35 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు పాటిస్తూ, తరచూ రక్తపరీక్షలు అనగా ఎఫ్‌బిఎస్, పిపిబిఎస్, హెచ్‌బిఎ-1-సి, ఒజిటిటి, కొలెస్ట్రాల్ వంటి రోటీన్ పరీక్షలు చేయించుకోవాలి. బిపి తగ్గించుకోవాలి. డాక్టర్ సలహాలు, సూచనలు పాటించాలి.

ప్రజాశక్తి - కడపఅర్బన్

రక్తదానం - అవగాహన

చిన్న దెబ్బ తగిలినా మన శరీరం నుండి బయటకు తొంగి చూసేది రక్తం. దాని విలువను నేటి ఆధునిక యుగంలో కూడా పూర్తిగా గుర్తించడం లేదు. నిజానికి ప్రకృతిలో అత్యంత విలువైనదేది అన్న ప్రశ్నకు సమాధానం రక్తమేనని సమాధానం వస్తుంది. కారణం ఇప్పటికీ రక్తానికి పూర్తిస్థాయిలో ప్రత్యామ్నాయం లేదు. ఏ ఫ్యాక్టరీలోనూ తయారవదు. ఈ రక్తాన్ని ఉత్పత్తి చేసే శక్తి, సామర్థ్యం కేవలం మానవ దేహానికి మాత్రమే ఉంది. అందుకే రక్తం చాలా అపూర్వమైనది. అపురూపమైనది. ఆకలైన వాడికి అన్నం పెడితే ఆకలి తీరుతుంది. అదే ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి రక్తం దానం చేస్తే వారి ప్రాణం నిలుస్తుంది. కాబట్టి అన్ని దానాల కన్నా మిన్న అయినది రక్తదానం. రక్తదానం చేయడమంటే మన ద్వారా మరో కొంతమందికి ప్రాణదానం చేయటమే. అయితే నేటికీ ఈ రక్తదానం విషయంలో ఎన్నో అపోహలు, మరెన్నో అనుమానాలు ఉన్నాయని చిగురుపాటి మంజు వాణి వరప్రసాద్ లయన్స్ డిస్ట్రిక్ట్ 324 సి4 బ్లడ్ బ్యాంక్ నిర్వాహకులు డాక్టర్ ప్రసాద్ తెలిపారు.

ఎవరికైనా క్లిష్టమైన ఆపరేషన్లు చేయాల్సి వచ్చినా, ఎవరైనా రక్త సంబంధ వ్యాధులతో బాధ పడుతున్న, ప్రమాదంలో క్షతగాత్రులైనా ముందుగా అత్యవసరంగా అవసరమయ్యేది రక్తం. చాలా సందర్భాల్లో మనం చూస్తూ ఉంటాం, వింటూ ఉంటాం. చాలా రక్తం పోయింది రక్తం ఎక్కించాలని లేకపోతే ప్రాణాలకే ప్రమాదం అని, రక్తం ఎక్కించకపోతే కాపాడటం అసాధ్యమని డాక్టర్లు చెబుతుంటారు. నేడు హాస్పిటల్స్‌కి వెళ్తే ప్రతి పదిమంది కేసుల్లో ఒకరికి రక్తం ఎక్కించాల్సి వస్తుందని అంతర్జాతీయ సంస్థలు అంచనా వేశాయి.

ప్రపంచ ఆరోగ్య సంస్థ 1997లో ఆసియా దేశాల్లో రక్తం అవసరం, అందుబాటులో ఎలా ఉంటుందన్న సర్వే జరిపింది. ఈ సర్వే ప్రకారం మన దేశంలో ఏడాదికి 90 లక్షల యూనిట్ల రక్తం అవసరమవుతుండగా కేవలం 30 లక్షల యూనిట్లే లభ్యమవుతోందని లెక్క తేల్చింది. అందులో కూడా 40 శాతం మాత్రమే స్వచ్ఛంద రక్తనాళాల ద్వారా లభిస్తుంది. మిగతాది రోగుల బంధువుల ద్వారా లేదా డబ్బు తీసుకుని రక్తదానం చేస్తున్న వారి ద్వారానే లభిస్తుంది. సర్వే జరిపి ఇన్ని సంవత్సరాలవుతున్నా పరిస్థితుల్లో ఎలాంటి మార్పు లేదు. ప్రాణాధారమైన రక్తం అవసరం. ఇంకా పెరుగుతున్న రక్తదానం చేసేందుకు మనలో చాలా మంది ముందుకు రావటంలో వెనుకడుగువేస్తున్నారు. ఈ ఉదాసీనతకు కారణం ఏమిటి? రక్తం ఆవశ్యకతను, ప్రాముఖ్యాన్ని మనం గుర్తించలేకపోవడమే. చాలా మందికి అపోహలు, అపనమ్మకాలు పెరుగుతున్నాయి. ఈ పరిస్థితుల్లో రక్తదానం పైన అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

రక్తదానానికి ముందు తరువాత ఎలా ఉంటుంది

రక్తదానం చేసే రోజు మామూలుగా ఎప్పటిలాగానే ఆహారం తీసుకోవాలి. రక్తాన్ని తీసుకోవడానికి ముందు డాక్టర్లు మన వ్యక్తిగత సమాచారాన్ని అడిగి తెలుసుకుంటారు. మన ఆరోగ్య పరిస్థితిని అర్థం చేసుకునేందుకు నాడి చూస్తారు. రక్తపోటు, శరీర ఉష్ణోగ్రత, రక్తంలో హిమోగ్లోబిన్ శాతం కొలుస్తారు. మనం ఏవైనా మందులు వాడినా, వాడుతున్నప్పుడు డాక్టర్‌కు చెప్పాలి. అన్నీ సరిచూసిన తరువాతే రక్తం తీస్తారు. రక్తం, ఇచ్చిన అనంతరం కొద్దిసేపే అక్కడే విశ్రాంతి తీసుకోవాలి. ఆ తరువాత 24 గంటల పాటు నీరు పళ్ల రసాలు వంటి ద్రవ పదార్థాలు తీసుకోవాలి. ఒక గంట సేపే వాహనం నడపరాదు. ఖాళీ కడుపుతో గానీ, కడుపు నిండా గానీ తిని ఇవ్వకూడదు.

ఎవరైనా చేయవచ్చు

18 సంవత్సరాల నుండి 60 ఏళ్ల మధ్య వయసు ఉండి 45 కేజీల బరువున్న ఆరోగ్యవంతులైన వారు ఎవరైనా రక్తదానం చేయవచ్చు. మధుమేహం గుండె జబ్బులు వంటివి లేనివాళ్లు, రక్తపోటు నార్మల్‌గా ఉన్నవాళ రక్తదానం చేయడం ఉత్తమం. ఆరోగ్యవంతులు ఫ్లూ జ్వరం, మలే రియా, టైఫాయిడ్ వంటివి లేని రోజున రక్తదానం చేయాలి. మరీ ముఖ్యంగా ఆస్పిరిన్ వంటి మందులేవీ తీసుకోకూడదు. ఒకసారి రక్తదానం చేసిన వాళ్లు తిరిగి 3 నెలలకు మళ్లీ రక్తం ఇవ్వొచ్చు.

ఎవరు చేయకూడదు?

1. హెపటైటిస్‌లో (బి,ఎ,సి) బాధపడిన వాళ్లు రక్తదానం చేయరాదు. వీరి రక్తం ద్వారా హెపటైటిస్ వైరస్ ఇతరులకు సోకే అవకాశం ఉంది. ముందు జాగ్రత్త చర్యగా హెపటైటిస్‌తో బాధపడిన వారి సన్నిహితులు ఓ ఏడాది పాటు రక్తం ఇవ్వకుండా ఉంటే మంచిది.
2. సిఫిలిస్, గనేరియా వంటి సుఖవ్యాధులున్నవారు రక్తదానం చేయరాదు.
3. హెచ్‌ఐవి పాజిటివ్ (ఎయిడ్స్) ఉన్నవాళ్లు ఎక్కువ మందితో లైంగిక సంబంధాలున్న వాళ్లు. స్వలింగ సంపర్కులు, మాదకద్రవ్యాలు సేవించేవాళ్లు, సెక్స్ వర్కర్లు ఇవ్వకూడదు.

ఎంత రక్తం శరీరంగా నుండి తీస్తారు?

ఆరోగ్యవంతులైన వ్యక్తి శరీరంలో 5 నుండి 6 లీటర్ల రక్తం ఉంటుంది. సాధారణంగా రక్తదానం చేసేటప్పుడు దాత బరువును బట్టి 300 మిల్లీ లీటర్ల నుండి 400 మిల్లీ లీటర్లు మాత్రమే తీస్తారు. కాబట్టి రక్తదానం చేసినప్పుడు మన నుండి తీసేది మన శరీరంలోని మొత్తం రక్తంలో 8 శాతం మాత్రమే ఎంత రక్తదానం చేస్తామో అదంతా దాదాపు వెంటనే మన శరీరం సమకూర్చుకుంటుంది.

మొత్తంగా 24 నుండి 72 గంటల్లో మన శరీరం పూర్తిస్థాయి రక్తం చేకూరుతుంది. రక్తదానం చేయడం వల్ల మనకు ఎలాంటి నష్టం ఉండదు. కాబట్టి ఎలాంటి అపోహలు పెట్టుకోవాల్సిన పనిలేదు. సంవత్సరానికి 4 సార్లు నిస్సంకోచంగా రక్తదానం చేయవచ్చు. ◆

డాక్టర్స్ డే శుభాకాంక్షలు
వైద్యులకు, వైద్య మిత్రులకు,
వైద్య రంగ నిపుణులకు
అంతర్జాతీయ
వైద్యుల దినోత్సవ
శుభాకాంక్షలు

డా॥ వేణుగోపాల్ రెడ్డి, MBBS
పిహెచ్‌సి జిల్లెళ్లమంద,
కె.వి.పల్లి మండలం.

గ్లోబలైజేషన్

అద్దేపల్లి రామమోహన్ రావు

'అంతర్జాతీయ వ్యాపార
తుఫానులో
సొంత ముద్ర చెరిగిపోయిన
వింత వస్తువును నేను
మనిషి స్థానంలో
వస్తువునారాధిస్తున్న
కొనుగోలు దారుణ్ణి నేను
నిన్న నేను నా అవసరానికే
వస్తువులు కొన్నాను
నేడు నేను నా స్థాయి కోసం
వస్తువులు కొంటున్నాను
రేపు నేను ఒక వస్తువుని
కావడం కోసం
జీవితాన్ని అమ్ముకుంటాను'

డాక్టర్స్ డే శుభాకాంక్షలు

మనకు తల్లిదండ్రులు ఊపిరిపోస్తారు...
డాక్టర్లు పునర్జన్మను
ప్రసాదిస్తారు... అలాంటి
వైద్యులందరికి
జాతీయ వైద్యుల
దినోత్సవ
శుభాకాంక్షలు

నల్లంశెట్టి నాగార్జున
జనసేన కోఆర్డినేటర్, జమ్మలమడుగు

జాతీయ వైద్యుల దినోత్సవ శుభాకాంక్షలు
* ఎముకలు, కీళ్ళు, నరముల వ్యాధులకు శస్త్ర చికిత్స చేయబడును.
* న్యూరాలజి అండ్ న్యూరో సర్జన్ వైద్యసేవలు
* కిడ్నీ, మూత్రపిండాల వైద్యసేవలు
* గుండె వ్యాధులకు * ఊపిరిత్తులు
* మెదడు వెన్నెముక మొదలగు ఆరోగ్య సమస్యలకు వైద్యసేవలు
* సిటి స్కాన్, అల్ట్రా సౌండ్ డిజిటల్
* ఎక్స్‌రే, ఇసిజి, ఫిజియో థెరఫీ మొదలగు సౌకర్యాలు కూడా అందుబాటలో ఉన్నాయి.

డా॥ యమ్.దినేష్‌కుమార్‌రెడ్డి
శ్రీ ఝాన్సీ హాస్పిటల్
తిరుపతి రోడ్డు,
పీలేరు.

డాక్టర్స్ డే శుభాకాంక్షలు
పవిత్రమైన వైద్య వృత్తిలో పనిచేస్తూ ప్రజలకు
నిత్యం తమ సేవలందిస్తూ వృత్తే దైవంగా భావించి
పని చేస్తున్న
వైద్యులందరికీ
డాక్టర్స్ డే
శుభాకాంక్షలు

డా॥ కె. ఇక్బాల్ అహ్మద్ ఖాన్
BSA హాస్పిటల్ (ఫిట్స్ అండ్ పెరాలసిస్)
మహల్, కలికిరి మండలం
సెల్: 9440187066

చలపతి
శ్రీ శ్రీనివాస ప్రథమ చికిత్సాలయం
పాతబస్టాండ్, సదుం రోడ్, పీలేరు
సెల్: 9441646387

వైద్య ప్రమాణాల మెరుగుదలకు ప్రాధాన్యత

- రూ.4 కోట్లతో ఆధునిక పరికరాలు ఏర్పాటు
- ఎత్తుడు, వంకర, ఇంప్లాంట్ చికిత్సలు
- అర్బన్ పిహెచ్‌సిల్లో మొబైల్‌వ్యాన్ సేవలు
- డెంటల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జోత్స్న

జిజిహెచ్ కళాశాలలో మెరుగైన విద్య, వైద్య సేవలపై దృష్టి సారించాం. బోధనతోపాటు ఆధునాతన ఎల్‌సిడి ప్రొజెక్టర్ల ద్వారా విద్యాబోధన, అసిస్టెంట్ ప్రొఫెసర్ల పర్యవేక్షణలో స్టడీఅవర్స్ నిర్వహించడం ద్వారా మెరుగైన ఫలితాలు సాధించడం జరుగుతోంది. ఇటీవల దేశంలోని వివిధ ప్రముఖ పట్టణాల్లోని కన్వెన్షన్లలో ఓరల్ మెడిసిసిన్ పీజీ కన్వెన్షన్‌లో సైంటిఫిక్ పేపర్ ప్రెజెంటేషన్ విభాగంలో పీజీ విద్యార్థులకు బెస్ట్‌పేపర్స్ అవార్డు లభించడం పట్ల సంతోషాన్ని కలిగిస్తోంది. ఇదేతరహాలో ఎత్తుడు, వంకర, రూట్‌కెనాల్, ఇంప్లాంట్ ట్రీట్‌మెంట్ వంటి ఆధునిక చికిత్సలు అందిస్తున్నాం. డెంటల్ కళాశాలకు చెందిన 100 మంది బిడిఎస్ విద్యార్థులతోపాటు 23 సీట్లు లభించడం తెలిసిందే. పీజీ విద్యార్థులు అందుబాటులోకి రావడంతో మరింత మెరుగైన సేవలు అందించగలుగుతున్నామని పేర్కొంటున్న డెంటల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జ్యోత్స్నతో ముఖా ముఖి...

- ప్రజాశక్తి - కడప ప్రతినిధి

ముఖా ముఖి..

కళాశాల ఉన్నతికి తీసుకున్న చర్యలేమిటి?

ప్రతి ఐదుగురు బిడిఎస్, ఎండిఎస్ విద్యార్థులకు ఒక అసిస్టెంట్ ప్రొఫెసర్ పర్యవేక్షణలో స్టడీఅవర్స్ నిర్వహిస్తున్నాం. కార్పొరేట్ విద్యా సంస్థల తరహాలో విద్య, వైద్య సేవలపై కేంద్రీకరించాం. ఫలితంగా విద్యార్థుల ఉత్తీర్ణత మొదలుకుని, డిజిటల్ విద్యాబోధన, ల్యాబ్, గ్రంథాలయాల్లో విద్యార్థులు గడిపి సబ్జెక్టు సంబంధిత విషయ పరిజ్ఞానాన్ని మెరుగుపరుచుకునేందుకు అవకాశం కల్పించాం.

డెంటల్ కోర్సుల వివరాలు తెలపండి?

రిమ్స్ డెంటల్ కళాశాలలో బిడిఎస్, ఎండిఎస్ కోర్సులు అందిస్తున్నాం. ఇందులో 100 బిడిఎస్, 23 ఎండిఎస్ కోర్సుల్లో విద్యాభ్యాసం జరుగుతోంది. పీజీ పోస్టుల్లో గతేడాది 11 సీట్లకు అదనంగా 12 సీట్లకు అవకాశం రావడంతో పీజీల సంఖ్య 23 సీట్లకు పెరిగింది.

మౌలిక వసతులను వివరించండి?

డెంటల్ కళాశాలలో రూ.4 కోట్ల వ్యయంతో ఆధునిక పరికరాలు ఏర్పాటు చేశాం. వీటితోపాటు లైబ్రరీలో రూ.లక్షలాది విలువ కలిగిన పుస్తకాలు, బేసిక్ సదుపాయాలు, హాస్టళ్లలో లైటింగ్ సదుపాయాల కల్పన, తరగతి గదుల్లో కుర్చీలు, ఇతర బోధ నావస రాలను ఏర్పాటు, మెనూ సంబంధిత సమస్యలు తలెత్తకుండా జాగ్ర త్తలు తీసుకున్నాం.

సిడిఎస్ సమావేశాల గురించి తెలపండి?

ఏడు రోజులకు ఒకసారి (సిడిఎస్) సమావేశాలు నిర్వహిస్తాం. కళాశాల అభివృద్ధి నిధి (సిడిఎస్) సమావేశాన్ని డిఎంఇ అధ్యక్షతన నిర్వహిస్తాం. ఇందులో కళాశాల సంబంధిత సమస్యలను ప్రస్తావించడం

జరుగుతుంది. ఆయన ఆదేశాల మేరకు అ వ స ం ′ వె ౖ న సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటాం.

ఫ్యాకల్టీ ఖాళీలపై స్పందించండి?

తొమ్మిది ప్రొఫెసర్ పోస్టులకుగానూ ఎనిమిది మంది, అసోసి యేట్స్ 09, అసిస్టెంట్ ప్రొఫెసర్స్ 28 మంది ఉన్నారు. 17 సెక్షన్లకు 10 మంది ట్యూటర్స్ ఉన్నారు. నెలాఖరు నాటికి మిగిలిన ఒక ప్రొఫెసర్, 15 అసోసియేట్, ఏడు అసిస్టెంట్, రెండు ట్యూటర్ పోస్టు ను భర్తీ చేస్తాం.

డెంటల్ కోర్సుల వివరాలు తెలపండి?

డెంటల్ కళాశాలలో తొమ్మిది కోర్సులున్నాయి. వివరాలు ... ఓరల్‌సర్జరీ, పెరియాడాంటిక్స్, ప్రాస్తోడాంటిక్స్, ప్రాస్తో డాంట్రిక్స్, ఓరల్ మెడిసిన్ అండ్ రేడియాలజీ, కన్సర్వేటివ్ డెంటిస్ట్రీ, పీడో డెంటాన్షియా, ఆర్థోడెన్షియా, కమ్యూనిటీ అండ్ ప్రివెంటివ్ డెం టిస్ట్, ఓరల్ పాథాలజీ వంటి కోర్సులున్నాయి.

చికిత్సల వివరాలు తెలపండి?

రోజూ ఓపి రోగులు 100 నుంచి 250 మందికి చేరుకుంది. ఈలెక్కన నెలకు ఓపి రోగుల సంఖ్యను లెక్కిస్తే సగటున 6000 మందికి వైద్య సేవలు అందించాం. ఐపి రోగులను పరిశీలిస్తే 60 మందికి వైద్య సేవలు అందించడం జరుగుతోంది. కోవిడ్ సమయంలో మూకోర్మైనోసిస్ కేసులకు చికిత్స అందించడమైంది. దీంతోపాటు వారానికి 20 మందికి ఫిక్స్‌డ్ పళ్లను కట్టడం జరుగుతోంది. ఈలెక్కన నెలకు 100 మందికి ఫిక్స్‌డ్ దంతాలను ఏర్పాటు చేస్తున్నాం.

మొబైల్‌వ్యాన్ సేవలపై మీరేమంటారు?

ఎన్‌హెచ్‌ఎంసితో ఒప్పందం కుదుర్చుకుని అధునిక వైద్య పరికరాలతో కూడిన మొబైల్ డెంటల్ వ్యాన్ సదుపాయానికి అవకాశం ఉంది. మొబైల్‌వ్యాన్ సహాయంతో అర్బన్ పిహెచ్‌సి ప్రాంతాలకు వెళ్లి వైద్య సేవలు అందించడం జరుగుతోంది. వారానికి రెండు, మూడు విడతలుగా వెళ్లి వైద్యసేవలు సహా మందులు పంపిణీ చేస్తున్నాం.

జిల్లాలో వ్యాధుల నివారణకు చర్యలు

- డయేరియాపై అవగాహన
- వైఎస్ఆర్ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ నాగరాజు

ప్రజాశక్తి - కడప అర్బన్

జిల్లాలో అంటువ్యాధుల నివారణకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ కె.నాగరాజు చెప్పారు. డాక్టర్స్ డే సందర్భంగా ప్రజా శక్తితో మాట్లాడారు. జిల్లాలో డయేరియా నివారణపై దృష్టి సారించామని పేర్కొ న్నారు. జులై 1 నుంచి ఆగస్టు 31 వరకు స్టాప్ డయేరియాపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. డయేరియా కలుషితమైన ఆహారం, నీరు తీసుకోవడం వల్ల వస్తుందని చెప్పారు. ఈ వ్యాధి సోకితే అధిక నీళ్ల-విరోచనాలతో మనిషి నిరసించిపోతాడని పేర్కొన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వైద్య సిబ్బందితో డయేరియా రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని చెప్పారు. ప్రతి ఇంటికి వెళ్లి ఐదేళ్ల లోపు పిల్లలను గుర్తించి ఒఆర్ఎస్ ప్యాకెట్స్, జింక్ మాత్రలు పంపిణీ చేయాలన్నారు. పంచాయతీ సిబ్బందితో కలిసి వాటర్ ట్యాంకుల నుంచి నీటిని కలుషితం కాకుండా క్లోరినేషన్ చేయించాలని తెలిపారు. పైప్ లైన్ ఏదైనా లీకేజ్ ఉన్నట్టయితే వాటిని వెంటనే బాగు చేయించాలని చెప్పారు. ప్రతి బుధవారం వాటర్ టెస్ట్ చేయవలెనని పేర్కొన్నారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, ప్రతి విలేజ్ హెల్త్ క్లినిక్‌లో ఒఆర్ఎస్, జింక్ కార్నర్ ఏర్పాటు చేయాలని తెలిపారు. స్టాప్ డయేరియా క్యాంపెయిన్ నినాదంతో ప్రతి గ్రామములోనూ డయేరియా నియంత్రణపై ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించి, ప్రతి శుక్రవారం డ్రైడే-ఫ్రైడే ఆవశ్యకత గురించి అవగాహన కల్పించాలని చెప్పారు. డయేరియాతో మరణాలు ఉండకూడదన్నారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు ఆదేశించామన్నారు. సీజనల్ వ్యాధులపై వైద్య సిబ్బందిని అప్రమత్తం చేశామని చెప్పారు.

మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేస్తామన్నారు. డయోరియా సీజన్ 3 నెలలు ఉంటుందని, ఈ కాలంలో కాచి చల్లార్చిన నీరు తాగాలని కోరారు. చేతులను సోపుతో బాగా శుభ్రం చేసుకోవాలని తెలిపారు. డిపిఒ, ఆర్‌డబ్ల్యుఎస్, కార్పొరేషన్, ఐసిడిఎస్, విద్యాశాఖ అధికారులతో ఎప్పటికప్పుడూ సమీక్షిస్తున్నామని పేర్కొన్నారు. ఓవర్ హెడ్ ట్యాంకులపై కప్పులు మూసివేయాలని కలెక్టర్ ఆదేశాలు జారీచేశారని చెప్పారు. అవసరమైన వారికి ఒఆర్ఎస్ ప్యాక్స్, జింక మాత్రలు ఇస్తున్నామని తెలిపారు. వైద్య ఆరోగ్య సిబ్బందికి శిక్షణ ఇస్తున్నామన్నారు. కలుషిత నీరు, ఆహారం ఎక్కడైనా ఉన్నాయా అని పరిశీలిస్తున్నామని పేర్కొ న్నారు. వేడిగా ఉంటే ఆహార పదార్థాలు మాత్రమే తీసుకోవాలని చెప్పారు. ఆహారంపై మూతలు పెట్టు కోవాలని తెలి పారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ రాష్ట్రంలో 3,4 స్థానంలో ఉందని, కొన్ని ఇండికెట్స్‌లో మొదటి స్థానంలో ఉన్నా మన్నారు. వందశాతం దృష్టి సారించి పని చేస్తున్నామని పేర్కొన్నారు. డెంగీ కేసులు తగ్గుముఖం పట్టాయని చెప్పారు. నివారణకు చర్యలు తీసుకుం టున్నామన్నారు. ప్రజలు దోమతెరలు వాడాలని పేర్కొన్నారు. ఎక్కడ నిరు నిల్వ లేకుండా చూసుకోవాలని తెలిపారు. నిల్వ ఉన్న చోట ఆయిల్ బాల్స్, గంబూషియా చాపలు వదులుతున్నామని చెప్పారు. దోమల నివారణకు స్ప్రే చేస్తున్నామని పేర్కొన్నారు. డెంగీ వస్తే జ్వరం తగ్గినా 60 నుంచి 90 రోజుల వరకు పాజిటీవ్ ఉంటుందని తెలిపారు. భ్రుణ హత్యల నివారణకు ఎప్పటికప్పుడూ స్కానింగ్ కేంద్రాలను తమ కమిటీ సభ్యులు తనికీ చేస్తున్నారని చెప్పారు. ప్రయివేట్ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాలు అయ్యేలా చూడాలని ఆదేశాలు జారీ చేశామన్నారు. అనవరంగా సీజరియన్ చేయకూడదని పేర్కొన్నారు. పల్స్‌పోలియోను విజయవంతంగా పూర్తి చేశామని తెలిపారు. దేశంలో పోలియో లేకపో యినా ప్రపంచ ఆరోగ్య సంస్థ పిలుపు మేరకు పల్స్ పోలియో నిర్వహి స్తున్నామని చెప్పారు. పిహెచ్‌సిలు, యేరియా ఆసుపత్రులు, యుపిహెచ్‌సిలు సమర్థవంగా పనిచేస్తున్నాయన్నారు. వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తులు తీసుకోవాలని ప్రజలకు పిలుపు నిచ్చారు.

బిసిజి టీకాతో టిబి నుంచి రక్షణ

- ప్రభుత్వ ఆస్పత్రి వైద్యులు డాక్టర్ శంకర్

ప్రజాశక్తి-బి.కొత్తకోట

బిసిజి టీకా వేసుకోవడం ద్వారా టిబి నుంచి పూర్తిస్థాయి రక్షణ పొందవచ్చునని పిటిఎం మండలం, కందుకూరు ప్రభుత్వ ఆస్పత్రి వైద్యులు డాక్టర్ శంకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ ఇది కొత్త టీకా కాదని, పుట్టిన బిడ్డకు ఈ టీకా 24 గంటలకు లోపల వేస్తున్నామని తెలిపారు. ఇప్పుడు ఈ

బిసిజి టీకాను 60 సంవత్సరాల పైబడిన వారందరికీ, 18 సంవత్సరాల నుంచి 60 సంవత్సరాలు వరకు షుగర్ వ్యాధి కలిగి వున్న వ్యక్తులు, ధూమపానం అలవాటు వున్నవారు, గడిచిన 5 సంవత్సరాలలో టిబి సోకి తగ్గినవారు టీకా వేయించుకోవాలని సూచిం చారు. బిసిజి టీకాను సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రతి గురువారం వేస్తున్నట్లు తెలిపారు. అర్హులైన వారందరు ఈ టీకా వేయంచుకుని టీబి నుంచి రక్షించుకోవాలని ఆయన సూచించారు. కోరారు.

విద్యాసాగర్ ఆర్థోపెడిక్ హాస్పిటల్
డాక్టర్స్ డే శుభాకాంక్షలు
సోనోవిజన్ దగ్గర, కడప
76618 93909, 73370 03322
రాయలసీమలోనే మొట్టమొదటగా ప్రపంచ స్థాయి రోబోటిక్ టెక్నాలజీతో
మోకాలు & తుంటి, కీళ్ళమార్పిడి శస్త్రచికిత్సలు



రోబోటిక్ టెక్నాలజీ ప్రయోజనాలు: ❖100% ఖచ్చితత్వం ❖ తక్కువ నొప్పి ❖ త్వరితగతిన రికవరీ ❖ దీర్ఘకాలిక మన్నిక ❖ మోకాలి కీళ్ళ మార్పిడి శస్త్ర చికిత్సనందు అగ్రగామిగా పేరుపొందిన విద్యాసాగర్ హాస్పిటల్ 50 పడకల అత్యాధునిక సదుపాయాలతో. ❖ 17+ సంవత్సరాల అనుభవం ❖ 25000+ విరిగిన ఎముకల శస్త్ర చికిత్సలు ❖ కడప నందు 6000+ మోకాలు కీలు మార్పిడి శస్త్ర చికిత్సల అనుభవం ❖ 3 Lakhs+ happy satisfied patients
మా హాస్పిటల్ ప్రత్యేకతలు: ❖ "రోబోటిక్ టెక్నాలజీ" పద్ధతిలో మోకాలు కీలు మార్పిడి శస్త్ర చికిత్స ❖ లామినార్ ఎయిర్‌ఫ్లో థియేటర్ కాంప్లెక్స్ ❖ మా హాస్పిటల్ నందు సాఫ్ట్‌వేర్, బ్యాంక్, ఫ్యాక్టరీ ఉద్యోగులకు మరియు విద్యుత్ ఉద్యోగులకు (APSPDCL, APTRANSCO, APGENCO) వారి కుటుంబ సభ్యులకు ప్రైవేట్ హెల్త్ ఇన్స్యూరెన్స్ పాలసీ కలిగిన వారికి క్యాష్ లెస్ సౌకర్యం ద్వారా ఉచితంగా ఆపరేషన్స్ చేయబడును.❖ EHS (హెల్త్ కార్డు) గల వారికి మోకాలు కీలు మార్పిడి శస్త్ర చికిత్స అనుబంధ ఆసుపత్రి నందు డాక్టర్ సి. విద్యాసాగర్ రెడ్డి గారిచే ఆపరేషన్లు చేయబడును.

డాక్టర్ సి. విద్యాసాగర్ రెడ్డి
MBBS DNB (Ortho) MNAMS,
M.Ch (Ortho) USAIM
FIJR (Ganga Hospital, Coimbatore)
Experience @Orthoindy Hospital, USA
Asklepias Hospital, Germany.
Robotic Joint Replacement Surgeon

ఉన్నత ప్రమాణాలకు పెద్దపీట

- ఎమర్జెన్సీ మెడిసిన్ కోర్సులకు శ్రీకారం
- రూ.60 లక్షలతో లైబ్రరీ విస్తరణ
- మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట
- జిఎంసి ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.సురేఖ వెల్లడి

ముఖా ముఖి..

కడప జిఎంసి వైద్యకళాశాలను కర్నూలు, తిరుపతి, గుంటూరు, విశాఖ ప్రభుత్వ వైద్య కళాశాలలకు ధీటుగా నిలుపుతాం. ఇందులో భాగంగానే ఎమర్జెన్సీ మెడిసిన్ వంటి ఆధునిక కోర్సులు సహా ఇతర ఆధునిక కోర్సుల నిర్వహణలతో వడివడిగా ముందుకు సాగుతోంది. దీంతో పాటు వైద్య విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా లైబ్రరీ విస్తరణ, ఫ్యామిలీ అడాప్షన్ పేరుతో గ్రామీణ ప్రాంతాలను దత్తకు తీసుకుని వైద్య సేవలను అందించడంపై దృష్టి సారించాం. రెండేళ్ల కిందట నుంచి పీజీ సీట్ల సంఖ్య గణనీయంగా పెరగడంతో వైద్యసేవల్లో గణనీయమైన పురోగతి కనిపిస్తోంది. ఫలితంగా జిజిహెచ్ మెరుగైన వైద్యసేవలకు నిలయంగా మారింది. జిఎంసి ఏర్పాటైన దగ్గర నుంచి అంచెలంచెలుగా 33 నుంచి 113 వరకు పీజీ సీట్లను పెంచుకోవడం, ఎమర్జెన్సీ మెడిసిన్ వంటి ఆధునిక కోర్సులతో కూడిన వైద్యప్రమాణాలను పెంచుకుంటూ ముందుకెళ్తు న్నామని పేర్కొంటున్న జిఎంసి ప్రిన్సిపల్ డాక్టర్, ఎ.సురేఖతో ముఖాముఖి...

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

జిఎంసి లక్ష్యాలను వివరించండి?

జిఎంసి కళాశాలను ఉన్నత ప్రమాణాలకు నిలయంగా మార్చడమే లక్ష్యం. ఇందుకుగానూ జిఎంసి సిబ్బంది సహాయ సహకారాలతో ముందు కెళు న్నాం. ఫలితంగా రాష్ట్రంలోని కర్నూలు, తిరుపతి, గుంటూరు, విశాఖ వంటి ప్రముఖ ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రమాణాలను అందుకునే ప్రయత్నాల్లో ఉన్నాం.

జిఎంసి పురోగతి గురించి తెలపండి?

జిఎంసి పీజీ సీట్ల లభ్యత, అనుభవజ్ఞులైన ఫ్యాకల్టీ, నాణ్యమైన బోధన, లైబ్రరీ సదుపాయం, రీసెర్చ్‌ను ప్రోత్సహించడం, డిస్టింక్షన్స్‌తో ఉత్తీర్ణత సాధించడం వంటి విధానాలు అవలంభిస్తున్నాం. ఫలితంగా దేశంలోని హర్యానా, రాజస్థాన్, కేరళ, తమిళనాడు, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్ వంటి రాష్ట్రాల నుంచి విద్యార్థులు అడ్మిషన్స్ తీసుకుంటున్నారు.

మెడికల్ సీట్ల వివరాలు తెలపండి?

2023-24 అకడమిక్ ఇయర్‌లో 175 ఎంబిబిఎస్, 113 పీజీ సీట్లు న్నాయి. ఇడబ్ల్యుఎస్ కోటాను అమలు చేసిన నేపథ్యం, కొన్నేళ్ల నిరంతర శ్రమ కారణంగా 33 పీజీ సీట్ల నుంచి 113 పీజీ సీట్లకు చేరు కోవడం ఆనందంగా ఉంది.

ఫ్యాకల్టీ లభ్యతపై మాట్లాడండి?

ప్రీక్లినికల్, అనాటమీ, ఫిజియాలజీ, బయోకెమిస్ట్రీ, పారా క్లిని కల్, ఫార్మకాలజీ, మైక్రోబయాలజీ, పాథాలజీ, ఫోరెన్సిక్ మెడిసిన్, కమ్యూనిటీ మెడిసిన్, ఇఎంటి, ఆప్తాల్మజీ, సర్జరీ, మెడిసిన్ ఓబిజి, పీడి యాట్రిక్స్, ఆర్థోపెడిక్, డెర్మటాలజీ, ఫల్మనరీ మెడిసిన్, రేడియోలజీ, సైక్రి యాట్రీ, రేడి యోఆంకాలజీ, ఎమర్జెన్సీ మెడిసిన్ వంటి కోర్సులు అందుబా టులోకి రానున్నాయి. వీటికి సంబంధించిన అనుభజ్ఞులైన ఫ్యాకల్టీ అందుబాటులో ఉంది.

జిఎంసి విస్తరణ ప్రతిపాదనలేమిటి?

జిఎంసి విస్తరణ ఆలోచనలు ఉన్నాయి. ఇందులో రూ.60 లక్షలతో లైబ్రరీ విస్తరణ, జి ప్లస్‌త్రీ 63 గదుల చొప్పున రెసిడెన్షియల్ హాస్టల్ ఫ్లోర్‌కు 21 గదుల చొప్పున ఏర్పాటు చేసే ఆలోచనలో ఉన్నాం. వీటికి అటాచ్డ్ బాత్‌రూమ్స్, కొత్త ఎగ్జామినేషన్ హాల్ అందుబాటులోకి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నాం.

విద్యార్థుల ఉత్తీర్ణత ఎలా ఉంది?

10 మంది బిఎస్‌సి అనస్థీషియా టెక్నీషియన్స్ విద్యార్థులు ఉన్నారు. వీరిలో ఎనిమిది డిస్టింక్షన్స్, రెండు ఫస్ట్‌క్లాసులతో ఉత్తీర్ణత సాధించడమైంది. 175 మంది యుజిల్లో 175 మంది ఉత్తీర్ణత సాధించారు. ఇందులో 100 ఫస్ట్‌క్లాసులు, మూడు డిస్టింక్షన్స్ సాధింలచిన విద్యార్థులు ఉన్నారు. ఎంబిబిఎస్ సెకెండ్ ఇయర్ విద్యార్థులు డిస్టింక్షన్స్ ఉత్తీర్ణత సాధించడం పట్ల సంతోషంగా ఉంది.

జిఎంసి సిబ్బంది వివరాలు తెలపండి?

జిఎంసిలో 477 మంది సిబ్బంది ఉన్నారు. వీరిలో 277 మంది బోధన, 200 మంది బోధనేతర సిబ్బంది ఉన్నారు. బోధన సిబ్బందిలో 18 మంది ప్రొఫెసర్స్, అసోసియేట్ ప్రొఫెసర్స్ 60 మంది, అసిస్టెంట్ ప్రొఫెసర్స్ 114 మంది ఉన్నారు. వీరికి అదనంగా బోధనేతర సిబ్బంది 200 మంది వరకు ఉన్నారు.

అతిసారను నియంత్రణ చేద్దాం

- అన్నమయ్య జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కొండయ్య

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

అతిసారపై ప్రజల్లో అవగాహన కల్పించి నియంత్రించేందకు కృషి చేస్తున్నామని అన్నమయ్య జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కొండయ్య అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా ప్రజా శక్తితో మాట్లాడారు. జులై 1 నుంచి ఆగస్ట్ 31 వరకు రెండు నెలల పాటు జిల్లాలోని అన్ని గ్రామాల్లో అతిసార వ్యాధి నియంత్రణపై అవగాహన ప్రచార కార్యక్రమాలు, నియంత్రణ చర్యలు అనుబంధ శాఖలతో సమన్వయం చేసుకుని నిర్వహించాలని అన్నారు. ఇప్పటికే జిల్లా స్థాయిలో కలెక్టర్ ఆధ్వర్యంలో అనుబంధ శాకాధిపతులతో సమీక్ష సమావేశం నిర్వహించారని (వైద్య ఆరోగ్య శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ, గ్రామీణ నీటి పారుదల శాఖ, విద్యా శాఖ, పంచాయతీ రాజ్, మునిసిపల్ శాఖ) ఆయా శాఖల వారు చేయాల్సిన విధులపై దిశానిర్దేశం చేశారని అన్నారు. ఆగష్టు 31 వరకు ప్రణాళికలు సిద్ధం చేసుకుని అతిసార నియంత్రణపై విస్త ృతంగా ప్రచారం చేయాలని పేర్కొన్నారు. ఆయుస్మాన్ ఆరోగ్య మందిర్‌లో పని చేసే ఎమ్ఎల్‌హెచ్.పి/సిహెచ్ఒలో నీటి నాణ్యత పరీక్షలు నిర్వహించి ఫలితాలు యాప్‌లో అప్లోడ్ చేయాలని, అలాగే ఫలితాలు సాధారణంగా లేనప్పుడు సమాచారాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఆశా, అంగన్వాడీ, ఎఎన్ఎంలు, గృహ సందర్శనాలు నిర్వహించి ఐదేళ్లలోపు పిల్లలు ఉన్న ఇంటిలో ఒఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ చేయాలని ఆదేశించారు. ఆయుస్మాన్ ఆరోగ్య మందిర్‌లలో నిర్వహించే గ్రామీణ ఆరోగ్య పోషణ, పారిశుధ్య దినాలలో పాల్గొనే తల్లులకు ఒఆర్ఎస్ ప్రాముఖ్యత, ఎక్కడ లభిస్తాయి, ఎలా తయారు చేసుకోవాలి అనే అంశాలపై, చేతుల శుభ్రతపై అవగాహన కల్పించాలని కోరారు. మండల స్థాయిలో ఎంపిడిఒ .అధ్యక్షతన టాస్క్ ఫోర్స్ సమావేశం నిర్వహించాలని, మండల స్థాయిలో స్వయం సహాయక బృంద సభ్యులకు, విఆర్ఒలకు అవగాహన కల్పించాలని ఆదేశించామన్నారు. పాఠశాలలు, కళాశాలలో అతిసార నియంత్రణ పై అవగాహన కల్పించి విద్యార్థులకు వ్యాసరచన పోటీలు విద్యా శాఖతో కలసి నిర్వహించాలని సూచించామని తెలిపారు. గ్రామీణ నీటి పారుదల శాఖ వారితో కలిసి 104 సేవలకు కేటాయించిన మగ ఆరోగ్య కార్యకర్తలు ఓవర్ హెడ్ టాంక్స్ ను శుభ్రం చేయించడం, రోజూ ట్యాంక్ లోకి నీళ్ల వదులు వాటర్ మ్యాన్‌తో కలసి క్లోరినేషన్ లాగ్ బుక్ నిర్వహించాలని సంబంధితాధికారులకు సూచించామని తెలిపారు. పైప్ లైన్ లీకేజీలను, గ్రామంలో అపరిశుభ్రంగా ఉన్న ప్రమాదకర ఆరోగ్య పరిస్తితులు గుర్తించి పంచాయతీ కార్యదర్శి ద ృష్టికి తీసుకెళ్లడం వంటివి చేయిస్తామన్నారు. అందరం కలసికట్టుగా పనిచేసి అతిసార వ్యాప్తిని అరికట్టి ప్రజారోగ్యాన్ని కాపాడుదామని తెలిపారు.

ఉన్నదానితో సంతృప్తి పడడం ఉత్తమం, మనకున్న జ్ఞానం చాలని భావించడం అవివేకం	- ఎస్ రాధాకృష్ణణ్
ప్రకృతి నడకను అనుసరించు.. దాని రహస్యం ఓర్పే	- ఎమర్సన్
సాంద్రీకరించబడిన ఆర్థికాంశాలే రాజకీయాలు	- కారల్‌మార్క్స్
దేనికీ ఎన్నడూ భయపడకు అది నీ బలహీనతకు సూచిక	- నెహ్రూ
విత్తనం నూతన జీవితం కోసం మరణిస్తుంది... మనిషి కూడా	- జాన్‌కీట్స్
తన బలహీనతను గుర్తించలేని ఏ వ్యక్తీ కీర్తి శిఖరాలను అధిరోహించలేడు	- రస్కెల్

ఆడపిల్ల ఆరోగ్యంపై ఆహార ప్రభావం



కాలం మారింది.. కాలంతో బాటూ మనమూ మారుతున్నాం. మనతో బాటే మన అలవాట్లు... అవసరాలు... ఆహార సౌకర్యాలు అన్నీ మారిపోతున్నాయి. ఫలితంగా ఆరోగ్యపరంగా స్థాయీ వ్యత్యాసాలు అనివార్య మవుతున్నాయి. ముఖ్యంగా ఇప్పుడు దొరకుతున్నంత వెరైటీ ఫుడ్స్ అప్పట్లో ఉండేవి కావు. చాలా ఇళ్లలో చుదయం మధ్యాహ్నం రాత్రీ ఇలా నాలుగు పూటలా కాస్తంత భోజనం చేసేసి, హాయిగా పనిపాటలు చేసుకునేవారు. ఆ తర్వాత కాలంలో ఉదయం సాయంత్రం టిఫిన్లు అల్పాహారాలు, మధ్యాహ్నం రాత్రి భోజనం తీసుకునేవారు. ఈ విధంగా ఇంట్లో శుచిగా రుచిగా తయారు చేసిన ఆహారం తీసుకున్నంతకాలం ఆరోగ్యంలో సమస్యలు చెప్పదగినంతా ఉండేవి కావు. ఇప్పుడు పరిస్థితి మారింది. ఇంటిలో తయారు చేయడం చాలా తక్కువయ్యింది. రెండీమేడ్ ఫుడ్స్ కోసం పరుగులు ప్రారంభమయ్యాయి. ఇంట్లో కూడా అయిదు నిమిషాల్లో తయారయ్యే (ఇన్‌స్టెంట్ ఫుడ్స్) పదార్థాలపై మోజు పెరిగింది! ఫలితంగా.. ఇప్పుడన్నీ కోరి తెచ్చుకున్న కొనుక్కుతెచ్చుకున్న ఆరోగ్య సమస్యలే.... సమగ్ర పౌష్టికాహార లోపం బాలబాలికలు పలు వురినీ సమస్యలకు గురిచేస్తున్నప్పటికీ ఆడపిల్ల విషయంలో వచ్చే ఆరోగ్య సమస్యలు కొంచెం అధికమనే చెప్పాలి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోనూ స్లమ్ ఏరియాల్లోనూ పెరిగే బాలికల్లో పౌష్టికాహార లోపం కారణంగా రక్తహీనత, ప్రొటీన్ క్యాలరీ మాల్ న్యూట్రిషన్, శారీరక మానసిక ఎదు గుదల లోపాలు, దంతసమస్యలు, రేచీకటి, స్కర్వీ రికెట్స్ వంటి వ్యాధులు నమోదువుతున్నాయి. ఈ వ్యాధుల కారణంగా ఆడపిల్లల్లో ఆలస్యంగా రజస్వల కావడం, రుతు క్రమంలో సమస్యలు ఎదుర వుతుంటాయి. ఉదయం కార్బోహైడ్రేట్ ఫుడ్స్ (ఇడ్లీ, గారె, రాగి జావ, రోజుకో గుడ్డు, ఓ గ్లాసు పాలు), మధ్యాహ్నం రాత్రి ఆకు కూరలు, పప్పు లేదా మాంసకృత్తులు, నాన్‌వెజ్ కూతరో భోజనం తీసుకోవాలి. ముఖ్యంగా గ్రామీణ వైద్యశాలల్లో ఉచితంగా లభించే ఐరన్ ఫోలిక్ క్యాప్సూల్స్, కాల్షియం టాబ్లెట్స్, ఎఎన్‌డి. విటమిన్ టాబ్లెట్స్ వంటివి వాడటం శ్రేయస్కరం. చిన్నతనంలో ప్రేమ, గారాబం లేదా అజాగ్రత్తలతో ఆహార విషయంలో సమ తుల్యత పాటించకపోతే – ఆడపిల్ల జీవితాంతం రక రకాల అనారోగ్య సమస్యలతో కాలం వెళ్లదీయాల్సి వస్తుం దని ఆధునిక వైద్యశాస్త్రం హెచ్చరిస్తోంది. అందుకే ఆహార నియమాలు, జాగ్రత్తలపై అవగాహన అత్యవసం. ఆహారం తీసుకునేటప్పుడు చేతులు శుభ్రంగా కడుక్కోవడం, ప్లేట్లు శుభ్రంగా కడుక్కోవడం, అవకాశం ఉన్న వారు ఆకుల్లో భోజనం చెయ్యడం ఎప్పుడూ మంచి అలవాట్లే. ఆడ పిల్లకు యుక్త వయసు వచ్చే వరకూ రోజుకు 2 వేలు నుండి 2,500 వరకు క్యాలరీల పౌష్టికాహారం అందించవలసి ఉంటుంది. గోధుమ రొట్టె, చపాతీలు, వర అన్నం ఇలా ఏది నచ్చితే అది తీసుకోవచ్చు. పిండి పదార్థాలు, మాంసకృత్తులు, కొవ్వు పదార్థాలు వంటి సమ తుల్య మైన ఆహారం తీసుకుంటూ... ఇగుర్లు వేపుడు కూరలు వాడకుండా ఉంటే ఆరోగ్యరీత్యా మంచిది.

డాక్టర్స్ డే శుభాకాంక్షలు
వైద్యం అంటే ఒక వృత్తిగా కాకుండా మనుషుల్ని బ్రతికించే ఓ మహాశక్తిగా ప్రజలకు సేవ చేస్తున్న డాక్టర్స్ అందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు... హ్యాపీ డాక్టర్స్ డే...
ప్రజాశక్తి అభిమాని
జమ్మలమడుగు.

డాక్టర్స్ డే శుభాకాంక్షలు
పవిత్రమైన వైద్య వృత్తిలో పనిచేస్తూ ప్రజలకు నిత్యం తమ సేవలందిస్తూ వృత్తే దైవంగా భావించి పని చేస్తున్న వైద్యులందరికీ డాక్టర్స్ డే శుభాకాంక్షలు

శ్రీనివాస్ ఆర్థో & జనరల్ హాస్పిటల్
మల్లెలవారి వీధి, పంచాయతీ ఆఫీసు ఎదురుగా, పీలేరు. సెల్: 9493958548, 8328104797, 9493951595.
డా॥ బి.శ్రీనివాస్
MBBS.,MS (Ortho)
(KMC, Kurnool)
ఎముకలు & నరాల వైద్యనిపుణులు

డాక్టర్స్ డే శుభాకాంక్షలు
వైద్యం అంటే ఒక వృత్తిగా కాకుండా మనుషుల్ని బ్రతికించే ఓ మహాశక్తిగా ప్రజలకు సేవ చేస్తున్న డాక్టర్స్ అందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు... హ్యాపీ డాక్టర్స్ డే...
ప్రజాశక్తి అభిమాని
జమ్మలమడుగు.

డాక్టర్స్ డే శుభాకాంక్షలు
ప్రజలకు విశిష్ట వైద్యసేవలు అందిస్తున్న డాక్టర్స్‌కు శ్రేయోభిలాషులకు, మిత్రులకు, మా కస్టమర్లకు డాక్టర్స్ డే శుభాకాంక్షలు...
నిస్సార్ చిన్నపిల్లల క్లీనిక్
డా॥ సి.నిస్సార్ అహమ్మద్
M.B.B.S., M.D.,(Pediatrics)
చిన్నపిల్లల ప్రత్యేక వైద్య నిపుణులు, బ్రాహ్మణ స్ట్రీట్, రాయచోటి.

డాక్టర్స్ డే శుభాకాంక్షలు
పవిత్రమైన వైద్య వృత్తిలో పనిచేస్తు ప్రజలకు తమ సేవలను అందిస్తూ వృత్తినే దైవంగా భావించి పనిచేస్తున్న వైద్యులందరికి డాక్టర్స్ డే శుభాకాంక్షలు
ఆంజనేయులు
ప్రజాశక్తి అభిమాని, కడప.

డాక్టర్స్ డే శుభాకాంక్షలు

పవిత్రమైన వైద్య వృత్తిలో పనిచేస్తూ ప్రజలకు నిత్యం తమ సేవలందిస్తూ వృత్తే దైవంగా భావించి పని చేస్తున్న వైద్యులందరికీ డాక్టర్స్ డే శుభాకాంక్షలు
డా॥ బి. సోమశేఖర్ రెడ్డి
ఎముకలు, కీళ్ళు, నరములు మరియు వెన్నెముక శస్త్ర చికిత్స నిపుణులు
గగన ఆర్థోపెడిక్ హాస్పిటల్
ఎస్‌వి డీలక్స్ రోడ్డు, పీలేరు. సెల్ : 9885715141

రోబోటిక్ మోకాలు కీళ్ల మార్పిడి శస్త్ర చికిత్సలు

ప్రముఖ మోకాళ్ల, కీళ్ల మార్పిడి శస్త్రచికిత్స నిపుణులు డాక్టర్ విద్యాసాగర్ రెడ్డి

ప్రజాశక్తి - కడప అర్బన్

రోబోటిక్ మోకాలు కీళ్ల మార్పిడి శస్త్ర చికిత్సలు విద్యాసాగర్ ఆస్పత్రిలో నిర్వహిస్తున్నట్లు డాక్టర్ విద్యాసాగర్‌రెడ్డి పేర్కొన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా ఆయన ప్రజాశక్తితో మాట్లాడారు. వైద్యరంగంలో విశేష సేవలందిస్తున్న మిత్రులకు, శ్రేయోభిలాషులకు, హాస్పిటల్ సిబ్బందికి, ఎప్పటికి తమపై నమ్మక ముంచిన ప్రజలకి ధన్యవాదాలు తెలిపారు. విద్యాసాగర్ హాస్పిటల్ 16 సంవత్సరాలుగా కడప జిల్లా, పరిసర జిల్లా వాసులకు ఎముకలు, కీళ్ల సంరక్షణారంగంలో విశేష సేవలందించడంతో పాటు ప్రపంచస్థాయి అత్యాధునిక టెక్నాలజీలని పరిచయం చేస్తూ 'మనిషి జీవితంలో ప్రతి ముందడుగుకు, కీళ్ల కదలికే కీలకం' అనే నినాదంతో నాణ్యమైన సేవలను ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చామని చెప్పారు. అత్యాధునిక సదుపాయాలతో 50 పడకల ఆర్థోపెడిక్ హాస్పిటల్, దీనికి తోడు అత్యాధునిక రోబోటిక్ టెక్నాలజీ ని జతపరచడం ద్వారా 100 శాతం సత్ఫలితాలతో 6,500లకు పైగా మోకాలు, తుంటి కీళ్ల మార్పిడి శస్త్రచికిత్సలను విజయవంతంగా నిర్వహించామని పేర్కొన్నారు. గత కొన్ని మాసాలుగా రోబోటిక్ టెక్నాలజీ ద్వారా దాదాపు 200 మోకాలి మార్పిడి శస్త్రచికిత్సలు విజయవంతంగా పూర్తిచేసి వాటి సత్ఫలితాలను వివిద మాధ్యమాల ద్వారా ప్రజలకు తెలియజేశామన్నారు. ఈ 'సిఒఆర్ఐ' రోబోటిక్ ద్వారా మోకాలు మార్పిడి, పాక్షిక మోకాలు మార్పిడి, తుంటి కీళ్ల మార్పిడి శస్త్రచికిత్స, రివిషన్ నీ రీప్లేస్మెంట్లు, సి.టి రేడియేషన్ అవసరం లేకుండా 'రియల్ ఇంటలిజెన్స్ హ్యాండ్ హెల్డ్ రోబోటిక్ ఆర్మ్ ' ఉపయోగించి శస్త్రచికిత్సలు చేయవచ్చన్నారు. వైద్యుడి శస్త్రచికిత్స నైపుణ్యం తోపాటు అత్యాధునిక కట్టింగ్ ఎడ్జ టెక్నాలజీలను వాడడంలో ఎప్పుడు ముందుంటూ 3-4 సంవత్సరాలు దేశ, విదేశాలందు (అమెరికా, జర్మనీ, సింగపూర్) రోబోటిక్ టెక్నాలజీ పై గడించిన విశేష అనుభవం, రోబోటిక్ టెక్నాలజీ ని డిజైన్ చేసిన బ ృందం తో చర్చల తర్వాత ఈ టెక్నాలజీ ని తీసుకువచ్చామని పేర్కొన్నారు. మోకాలి మార్పిడి (టికెఆర్) హిప్ రీప్లేస్‌మెంట్ (టిహెచ్‌ఆర్)తో సహా జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జరీలలో నొప్పిని తగ్గించడం, పేషెంట్ రోజు వారి పనులను పూర్తిస్థాయిలో పునరుద్దరించడం కీలకమని చెప్పారు. ఈ శస్త్రచికిత్సలు చేయించుకునే రోగులకు సరైన ఫలితాలను అందించడంలో మోకీలు పరికరం అమరిక, స్థిరత్వం, అలైన్మెంట్ 'ఖచ్చితత్వం' కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ప్రతి వ్యక్తి మోకాలు పరిమాణం, ఆకృతి భిన్నంగా ఉంటుంది కాబట్టి, రోబోటిక్ టెక్నాలజీ ద్వారా పేషెంట్ మోకాలు, ఎముకల 3డి ఇమేజ'స్‌ని శస్త్రచికిత్సలో భాగంగా తీసుకొనడం ద్వారా అరిగిన శాతాన్ని, ప్రాంతాన్ని సూక్ష్మ స్థాయిలో గుర్తించి,అవసరమైన మేరకే తక్కువ కోత ద్వారా తక్కువ బోన్ లాస్, తక్కువ టిషు్య లాస్ తో 100 శాతం ఖచ్చితత్వం తో మోకాలి ని ఆరు కోణాలలో ఇంప్లాంట్ ను చక్కగా అమర్చడం ద్వారా మోకాలుకు అధిక స్థిరత్వాన్ని చేకూర్చవచ్చు అన్నారు.

రోబోటిక్ టెక్నాలజీ ప్రయోజనాలు : 100 శాతం ఖచ్చితత్వం, త్వరితగతిన రికవరీ, తక్కువ నొప్పి, దీర్ఘకాలిక మన్నిక, సాధారణ మోకాలు అనే భావన, సునాయాసమైన గరిష్ట మోకాలు కదలికలు.

విద్యాసాగర్ హాస్పిటల్ ప్రత్యేకతలు : అత్యాధునిక ప్రపంచస్థాయి రోబోటిక్ టెక్నాలజీ, అధిక నాణ్యత గల విదేశీ (అమెరికా, జర్మనీ) మోకాలి పరికరాలు, ఇన్ఫెక్షన్ నిర్మూలనకు లామినర్ ఎయిర్ ఫ్లో థియేటర్స్ , సువిశాలమైన ఇన్-పేషెంట్ గదులు, చీఫ్ సర్జన్ రోజువారీ పర్యవేక్షణ, సాఫ్ట్ వేర్, బ్యాంకు, ఫ్యాక్టరీ ఉద్యోగులు, విద్యుత్ ఉద్యోగులకు, వారి కుటుంబసభ్యులకు ప్రైవేట్ ఇన్సూరెన్సు కార్డ్స్ కలిగిన వారికి క్యాష్ లెస్ పద్ధతిలో ఉచితంగా శస్త్రచికిత్సలు చేయబడును.



విద్యా సాగర్ హాస్పిటల్ చిరునామా : రాజీవ్ మార్గ్ రోడ్, సోనోవిజన్ షోరూమ్ దగ్గర, మారుతీనగర్, కడప. సంప్రదించవలసిన ఫోన్ నంబర్స్ : 7337003322, 76618 93909

'అరుణాచల'లో అత్యుత్తమ వైద్య సేవలు

- కార్పొరేట్ ఆస్పత్రులకు ధీటుగా వైద్యం
- సీనియర్ వైద్యనిపుణుల పర్యవేక్షణలో శస్త్రచికిత్సలు
- 24/7 గంటలపాటు అత్యవసర సర్వీసులు
- త్వరలో ఆరోగ్యశ్రీ సేవలు!
- ప్రముఖ వైద్య నిపుణులు రెడ్డప్పగారి నిరంజన్‌రెడ్డి

ప్రజాశక్తి - కడపప్రతినిధి

అరుణాచల ఇన్సిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అత్యుత్తమ వైద్య సేవలకు నిలయంగా మారిందని సంస్థ వ్యవస్థాపకులు ప్రముఖ గుండె వైద్య నిపుణులు రెడ్డప్పగారి నిరంజన్‌రెడ్డి పేర్కొన్నారు. వరల్డ్ డాక్టర్స్ డే సందర్భంగా ప్రజాశక్తి కలిసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక వైద్యశాస్త్ర పితామహుడైన హిప్పోక్రటీస్‌ను స్ఫూ ర్తిగా ఎందరో అభాగ్యులకు వైద్య సేవలు అందించడం సంతృప్తిని కలిగిస్తోందన్నారు. ప్రపంచంలో రోగాల బారిన పడి తీవ్ర బాధలు, వేదనలతో ఆస్పత్రులను ఆశ్రయించే వారి బాధలను తీర్చడంలో వైద్యులు తమ వంతు పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. రెండేళ్ల కిం దట కడప నగరంలో ఏర్పాటైన అరుణాచల్ ఇన్సిట్యూట్ ఆనతి కా లంలో కార్పొరేట్ తరహా సేవలు అందించడంలో ముందు వరుసన నిలుస్తోందన్నారు. చెన్నయ్, ముంబయ్, హైదరాబాద్, బెంగళూరు నగరాల్లోని కార్పొరేట్ ఆస్పత్రుల తరహాలో సేవలందిస్తోందని చెప్పా రు. అరుణాల్ ఇన్సిట్యూట్‌లో సంపూర్ణగుండె చికిత్సకు అవసర మైన యాంజియోగ్రామ్, స్టెంట్ ఏర్పాటు, పేస్‌మేకర్ అమర్చుట, చిన్న పిల్లల్లో గుండెకు రంధ్రం ఆపరేషన్లు వంటి చికిత్సలు అందుబాటు లో ఉన్నాయని తెలిపారు.

మహిళల వైద్యానికి చిరునామా

మహిళల ఆరోగ్య సమస్యల పరిష్కారానికి సుధీర్ఘ అనుభవం కలిగిన డాక్టర్ మమతేశ్వరి ఆధ్వర్యంలో గర్భిణులకు హైరిస్క్ ప్రెగ్ నీ్స, సుగర్, బిపి, థైరాయిడ్, నెలసరి సమ స్య, మోనోపాజ్, గర్భా శయ క్యాన్సర్ స్క్రీనింగ్, సాధారణ కాన్పులు సిజేరియన్ ఆపరేషన్లు, ఫ్యామిలీ ప్లానింగ్ ఆపరేషన్లు, ల్యాప్రోస్కోపిక్ సర్జరీల ద్వారా గర్భసంచి తొలగింపు, ఓవరీస్‌లో ప్రెగ్నెన్సీ తొలగించడం, పిల్లలు లేని వారికి చికిత్సలు ఉన్నాయని తెలిపారు. జనరల్ మెడిసిన్ విభాగంలో సుగర్, బీపీ, విషజ్వరాలు, జలుబు, దగ్గు, ఊపిరితిత్తుల్లో నీరు, టిబి, ఆయాసం, కామెర్లు, పాయిజినింగ్, పాముకాటు, తేలుకాటుకు చికిత్స అందుబాటులో ఉన్నాయని చెప్పారు.

జనరల్ సర్జరీల్లో ప్రత్యేకతలు :

హెర్నియా, హైడ్రోసీల్, అపెండిసైటిస్, వారికోస్ వెయిన్స్, గాల్‌స్టోన్స్, పేగురంధ్రం, ఫిసర్, ఫిస్టులా, ఫైల్స్, థైరాయిడ్, సర్జరీ లను సుధీర్ఘ అనుభవం కలిగిన వైద్య నిపుణుల పర్యవేక్షణలో శస్త్ర చికిత్సలు చేస్తారని తెలిపారు.

అందుబాటులో ఆర్థోపెడిక్ సేవలు :

విరిగిన ఎముకలకు శస్త్రచికిత్స మొదలుకుని కీళ్ల మార్పిడి ఆపరేషన్లు, స్పైన్-సర్జరీలు విజయవంతంగా నిర్వహిస్తామని తెలి పారు.

ఇన్సూరెన్స్ ప్యాకేజీల లభ్యత

అరుణాచల్ ఇన్సిట్యూట్ ఆఫ్ సైన్సెస్‌లో ఇన్సూరెన్స్ అండ్ హెల్త్ ప్యాకేజీలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. దీంతోపాటు అతి త్వరలో ఆరోగ్యశ్రీ సేవలు అందుబాటులోకి రానున్నాయన్నారు. ఇందుకు అవసరమైన రీతిలో అడ్వాన్స్‌డ్ ఐసియూ, లేటెస్ట్ క్యాత్ ల్యాబ్, 24-7 ఎమర్జన్సీ కేర్, అడ్వాన్స్డ్ ఆపరేషన్ థియేటర్స్, డెలి వరీ సూట్, స్పెషల్ రూమ్స్, డీలక్స్ రూమ్స్, జనరల్ వార్డ్సు, 24-7 ఫార్మసీ, 24-7 ల్యాబ్ సదుపాయం, 24-7 ఎక్స్‌రే, అంబులెన్స్, స్పేషస్ వెహికల్ పార్కింగ్ ఏరియా వసతులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

సన్నగిల్లుతున్న కుటుంబ వైద్యుల సంస్కృతి

నేటి సమాజంలో కుటుంబ వైద్యుల సంస్కృతి సన్నగిల్లడం ఆందోళన కలిగించే విషయం. మన కుటుంబానికి దగ్గర, మన గురించి సంపూర్ణంగా తెలిసిన, మనకు అందుబాటులో ఉండటమనేది ఎల్లవేళల శ్రేయస్కరం. నేటి ఆధునిక పరిస్థితులలో ఏ చిన్న ఆరోగ్య సమస్య వచ్చినా వెంటనే సూపర్ స్పెషాలిటీ వైద్యుని దగ్గరకు వెళ్తున్నారు. దీని వల్ల ఈ సమస్య ఆ వైద్యుని పరిధి లేకపోయినప్పటికీ కొన్ని పరీక్షలు చేయాల్సి వస్తున్నది. ఆ తర్వాత గాని ఆ సమస్యకు సంబం ధించిన వైద్యునికి రెఫర్ చేయడం జరుగుతుంది. ఈ ప్రక్రియలో అనవ సరంగా డబ్బు వ్యయం చేయడం, కాలయాపన కావడం జరుగు తోంది. అదే మన కుటుంబ వైద్యుడు ఉన్నట్లయితే తన పరిధిలో సాధా రణంగా వచ్చే చిన్న చిన్న సమస్యలు చికిత్స చేయడం, తన పరిధి దాటిన సమస్య అయితే వెంటనే దానికి సంబంధించిన స్పెషలిస్టుకు రెఫర్ చేసి మనకు మంచి జరిగేటట్లు చేయడం జరుగు తోంది. అధిక వ్యయంతో ప్రాచీన వైద్యసేవలున్న నేటి పరిస్థితులలో వైద్యులను నిందించడం రాకుండా ప్రజల్లో ఈ విషయంలో అవగాహన పెంచు కోవాలి. రోగాలు వచ్చినపుడు కాకుండా ముందే అన్ని విషయాల పట్ల అన్ని వయసుల వారు అవగాహన తప్పని సరిగా పెంచుకోవాలి. దీర్ఘకాలికంగా మనల్ని కృంగదీసే అనేక దీర్ఘకాలిక రుగ్మతలు రావడానికి ప్రధాన కారణాలు మానసిక ఒత్తిడులు, వాతావరణ కాలుష్యం, దుర్వ్యవసనాలు. వీటిలో వ్యసనాలకు బానిసలు కావడం, వాటి నుంచి బయటపడటం ప్రజల పరిధిలోనివి. అయి నప్పటికీ, ప్రభుత్వాలు కూడా పొగాకు, మధ్యపానంను నిషే ధించడం చాలా అవసరం. వీటిని కేవలం ఆదాయ వనరు లుగా మాత్రమే ప్రభుత్వాలు చూస్తున్నాయి. కాని వాస్తవంగా గణాంకాలను చూస్తే పొగాకు, మద్యం ఉత్పత్తులు, అమ్మకాల వల్ల ప్రభుత్వాలకు వచ్చే ఆదాయం కన్నా అనేక రెట్లు ఎక్కు వగా పొగాకు, మద్యపానం వల్ల వ్యాధులకు గురవుతున్న ప్రజల వైద్యానికి ప్రభుత్వం ఖర్చు చేస్తున్నదే ఎక్కువగా ఉంది. ఆవేశాలను, అసూయలను దూరం చేసుకోవడం ఇతరులతో పోల్చుకొనకుండా సంతృప్తికరమైన జీవనం కొనసాగించడం వల్ల మానసిక ఒత్తిడులను తగ్గించుకోవచ్చు.

అనేక వేల సంవత్సరాల కిందట స్వతహాగా దర్శించి అనుభూతి చెంది అనేక యోగ ప్రక్రియ లను మన రుషులు, యోగులు మానవాళికి అందించారు. ఈ ప్రక్రియలు నేటి ఆధునిక జీవితంలో వచ్చే అనేక ఆరోగ్య సమస్యలకు ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గానీ పరిష్కారాన్ని చూపిస్తున్నారు. మన యోగులు చెప్పిన విషయాన్నీ నిజాలేననీ, నేడు ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న అనేక శాస్త్రీయ పరిశోధనల వల్ల తెలుస్తున్నది. యోగాలో భాగమైన ప్రాణాయామం సాధాన చేయడం వల్ల పారాసింపొథెటిక్ నాడీ వ్యవస్థ ఉత్తేజితం చెంది, స్ట్రెస్ హార్మోనుల స్థాయి తగ్గి క్రమంగా అన్ని రకాల వల్ల ఒత్తిడులు తగ్గిపోయి రోగాలు నయమయ్యే పరిస్థితులు ఉన్నాయి. యోగాసనాలు, సూర్యనమస్కారాలు వల్ల ప్రపంచంలో ఏ శారీరక వ్యాయామాలకన్నా తక్కువ సమయంలో ఎలాంటి దుష్ప్రభావాలు లేకుండా శరీరానికి వ్యాయామం జరగడమే కాకుండా, మానసికంగా భావోద్వేగాలపరంగా అనేక సానుకూల మార్పులు జరుగుతాయి. ఆరోగ్యం విషయంలో రాబోయే కాలంలో మరింతగా ఎక్కువ సమస్యలకు గురయ్యే పరిస్థితులు కనపడుతున్నాయనీ, వీటి బారిన పడకుండా ఉండాలంటే బాల్యంలోనే బలమైన పునాదులు పడాలి. ఆహార నియమాలతో పాటు యోగా, ప్రాణాయామాలు జీవితంలో ఒక ప్రధాన భాగమైతే శరీరం వ్యాధిగ్రస్తం కాకుండా నిండు నూరేళ్లు చల్లగా ఉంచవచ్చు.

- డాక్టర్ కె.కల్పన, వైద్యులు, ప్రముఖ యోగా థెరపిస్టు.

చదవండి!
చదివించండి !!
ప్రజాశక్తి
తెలుగు దినపత్రిక

వ్యాపార ప్రకటనలకు సంప్రదించండి. వివాహ, పుట్టిన రోజు, స్వదేశీ, విదేశీ ఆగమనం, పదవీ విరమణ సందర్భంగా మీ మిత్రులు, బంధువులకు శుభాకాంక్షల ద్వారా మీ సంతోషాన్ని తెలియజేయండి

చిరునామా :
ప్రజాశక్తి తెలుగు దినపత్రిక కార్యాలయం
42/347-10-1, సింహపురికాలనీ, కడప. ఫోన్ : 08562-295623

జనుల వలన జనుల కొరకు
జనరాజ్యం విత్తుకుంది
జయపతాకమెత్తుకుంది
ధనస్వామ్య వర్గమ్ములు
నిరదించే దినవార్తల
సరిదిద్దుచు జనావళికి
సత్యముచాటే గొంతుక
శ్రామిక జనశ్రేయస్కర
సామ్య సంఘ సంస్థాపక
ప్రజాశక్తి దినపత్రిక

- డా॥ ఆరుద్ర

ప్రజాశక్తి స్వాగత గీతిక

"ప్రజాశక్తి" దినపత్రిక
నిజ కమ్యూనిజ వేదిక
శ్రామిక జన శ్రేయస్కర
సామ్య సంఘ సంస్థాపక
ధన స్వామ్య వర్గమ్ములు
నిరదించే దిన వార్తల
సరిదిద్దుచు జనావళికి
సత్య ముచాటే గొంతుక
గణతంత్రము పేరు చెప్పి
గద్దెలెక్కి గద్దించే
అధినాథుల అవినీతిని
హడలగొట్టు అశ్లేసిక
చెదరగొట్టు ఖుర్యూత్రిక
వస్తున్నది వస్తున్నది
వాస్తవాన్ని తెస్తున్నది
ప్రఖ్యాపన మార్క్సియము
వ్యాఖ్యానము చేస్తున్నది
నడుం కట్టి తుడుంకొట్టి
నవ మార్గం వేస్తున్నది
సుత్తిపట్టి కొడవలెత్తి
శఖరావం చేస్తున్నది
జనుల వలన జనుల కొరకు
జనరాజ్యం విత్తుకుంది
జయపతాక మెత్తుకుంది

- ఆరుద్ర

డాక్టర్స్ డే శుభాకాంక్షలతో...
శ్రీచక్ర హాస్పిటల్
ఆర్అండ్‌బి గెస్ట్‌హౌస్ ప్రక్కన, తిరుపతి రోడ్డు, పీలేరు - 517214
వైద్య వృత్తిలో విశిష్ట సేవలందిస్తూ నిత్యం ప్రజాసేవకు అంకితమై అందరి మన్ననలను పొందుతున్న డాక్టర్ మిత్రులకు, ప్రజలకు, శ్రేయోభిలాషులకు అందరికీ డాక్టర్స్ డే శుభాకాంక్షలు...
పీలేరు పట్టణ పరిసర ప్రాంత ప్రజలకు శుభవార్త
ఇప్పుడు మన శ్రీ చక్ర హాస్పిటల్‌లో జనరల్ మెడిసిన్ వైద్యులు, చర్మవ్యాధుల నిపుణులు, ల్యాపరోస్కోపిక్ సర్జన్ అందుబాటులో ఉన్నారు.
డాక్టర్ కె.చైతన్యరెడ్డి
MBBS., MD., DVL
చర్మవ్యాధి నిపుణులు,
అన్ని రకాల చర్మవ్యాధులకు చికిత్స చేయబడును.
వృద్ధాప్య సమస్యలకు, జుట్టుపరమైన సమస్యలకు ప్రత్యేక చికిత్స
డాక్టర్ ఎ.శ్వేతారాణి
MBBS., MD.,(General Medicine)
Gold Medalist
షుగరు, బిపి మరియు అన్నిరకాల విషజ్వరాలకు
పీలేరులో నెం.1 హాస్పిటల్

డాక్టర్స్ డే శుభాకాంక్షలు
వైద్య వృత్తిలో విశిష్ట సేవలందిస్తూ...
నిత్యం ప్రజాసేవకే అంకితమై అందరి మన్ననలు
పొందుచున్న డాక్టర్ మిత్రులకు, శ్రేయోభిలాషులకు
మరియు పట్టణ ప్రజలందరికీ డాక్టర్స్ డే శుభాకాంక్షలు

శ్రీ కృష్ణ హాస్పిటల్
తల్లి పిల్లల మరియు మానసిక వైద్యశాల
శ్రీ కృష్ణ న్యూరోమైండ్ కేర్ సెంటర్

డా॥ పి.వి. చంద్రశేఖర్
M.B.B.S., D.C.H.
Regd.No. 40732

డా॥ యస్. కవితా ప్రసన్న
M.B.B.S., M.S.(OBG)
M.B.B.S., MD. (Psy)
Regd.No. 42677

డా॥ సగిలి సుస్మిత
గర్భిణీ మరియు స్త్రీ వ్యాధి నిపుణులు
మా ప్రత్యేకతలు :
5/371, విజయనగరంవీధి, ప్రొద్దుటూరు - 516 360.
Ph: 08564-250633, Cell: 9248956845, 9290055674

డాక్టర్స్ డే శుభాకాంక్షలు
వైద్య వృత్తిలో విశిష్ట సేవలందిస్తూ...
నిత్యం ప్రజాసేవకే అంకితమై
అందరి మన్ననలు పొందుచున్న
డాక్టర్ మిత్రులకు, శ్రేయోభిలాషులకు
మరియు పట్టణ ప్రజలందరికీ
డాక్టర్స్ డే శుభాకాంక్షలు

Dr.Vikranth Teja
B.H.M.S., RGUHS BANGLORE
Ex-JRF CCRH, MUMBAI
Ex- GDMO, APVVP
THE VK HOMEOPATHIC CLINIC
★HEALING ★HEALTH ★HIVE
D.No.9/419, Beside Kanva Mart, Holmespet, Proddatur.

డాక్టర్స్ డే శుభాకాంక్షలతో...
గుండెజబ్బులు, బి.పి., షుగరు, ఊపిరితిత్తులు, కిడ్నీలు, లివరు, నరాల జబ్బులు, అసిడిటీ, పాముకాటు, తేలుకాటు, మూర్ఛవ్యాధి, మరియు వివిధ రకాలైన జ్వరాలకు ప్రత్యేక చికిత్స.
డాక్టరు గారు 24 గంటలు అందుబాటులో ఉంటారు.

డా॥ ఆర్. రవిచంద్రారెడ్డి
M.B.B.S., M.D.,(General)
ఫిజీషియన్ గుండెజబ్బుల నిపుణులు
ఎక్స్‌రెసిడెంట్ ఇన్ కార్డియాలజీ - నిమ్స్, హైదరాబాద్.
ఎక్స్ రిజిస్ట్రార్ - స్విమ్స్ - తిరుపతి.
శ్రీ సాయికృప హాస్పిటల్
గీతాశ్రమం వీధి, గాంధీ రోడ్డు, ప్రొద్దుటూరు. సెల్: 9246946943

Harmonic Scalpel And Vessel Sealer
శ్రీ హాస్పిటల్‌లో మాత్రమే
"Other OT Facilities"
1. Anaesthesia Ventilator
2. Multipara
3. ETCo2 Monitoring
4. Central Oxygen
5. Central Suction
6. Defibrillator

సింగిల్‌పోర్ట్ సర్జరీ

ల్యాప్ సర్జరీ
డాక్టర్స్ డే శుభాకాంక్షలతో...
వైద్య వృత్తిలో విశిష్ట సేవలందిస్తూ అందరి మన్ననలు పొందుచున్న డాక్టర్ మిత్రులకు, శ్రేయోభిలాషులకు మరియు పట్టణ ప్రజలందరికీ డాక్టర్స్ డే శుభాకాంక్షలు
శ్రీ హాస్పిటల్
ఆర్.ఎస్.రోడ్, ద్వారకానగర్,
హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు దగ్గర, కడప.
ఫోన్: 08562- 257499,
సెల్ : 93906 28111.
ఆరోగ్యశ్రీ, ఇహెచ్‌ఎస్ జర్నలిస్టుల హెల్త్‌కార్డులు ఉన్నవారికి, వారి కుటుంబ సభ్యులకు, జనరల్ సర్జరీ, గైనకాలజిస్టు సేవలు అందుబాటులో ఉన్నాయి. వీటిని సద్వినియోగం చేసుకోగలరు.
ఇన్సూరెన్స్ సేవలు అందుబాటులో కలవు.

అత్యవసర కేసులు అన్ని వేళలా చూడబడును

డాక్టర్ సి.ఓబుల్‌రెడ్డి
ఎక్స్ సీనియర్ రెసిడెంట్, స్విమ్స్, తిరుపతి.
ఎక్స్ లెక్చరర్, సెయింట్ జాన్స్ మెడికల్ కాలేజ్, బెంగుళూరు, మాజీ అసిస్టెంట్ ప్రొఫెసర్, రిమ్స్, కడప.
డాక్టర్ శ్రీలత
M.D.,(OBS&GYN)
స్త్రీ మరియు గర్భిణీ వ్యాధి నిపుణులు,
ఎక్స్ రిజిస్ట్రార్ ఫెర్నాండేజ్ హాస్పిటల్,
ఎక్స్ లెక్చరర్ సెయింట్ జాన్ మెడికల్ కాలేజ్, కడప.